VISALAANDHRA Phone 6376. ** Regd No. H. 203

ఉదయం

విశాలాంధ్ర

702416

సంపుటి 16, సంచిక 198] విజయవాడ 10—10—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

1967 క్యాలండర్లు సిద్ధముగా నున్నవి.

బ్రహ్మశ్రీ అవ్వారి వెంకట సుబ్బరాయ సిద్ధాంతిగారు గుణించిన పంచాంగం క్యాలెండర్లు అందముగా అచ్చు వేసి యున్నాము. స్వంత అడ్రసులతోనూ ప్రింటుచేసి పంపగలము. వెంటనే ఆర్డర్లు పంపి స్టాక్సు రిజర్వు చేసుకొన మనవి.

వివరములకు: సర్వోదయ ప్రెస్, విజయవాడ-6

"ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రజల కోర్కెలు సాధించగలం"

విజయవాడ విజయోత్సవంలో ఐక్యవేదికనుండి ఉభయకమ్యూనిస్టు నాయకుల ఉద్ఘాటన

ఆహారాందోళన జయప్రదం చేసిన పట్టణపౌరులకు అభివందనలు

విజయవాడ, అక్టోబరు 8

ఐక్యఉద్యమాలద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించగలమనీ, అందుకు విజయవాడలో సాగించిన ఆహారాందోళన తార్కాణమని ఉభయ కమ్యూనిస్టుపార్టీలకు చెందిన నాయకులు నిన్న యిక్కడ జరిగిన ఐక్యవేదికనుండి ఉద్బోధించారు.

అంతకుముందు మూడువేలమంది ప్రజలతో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సబ్‌కలెక్టరాఫీసునుండి న్యూ ఇండియా హోటల్ వద్దకు ఊరేగింపు జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రభృతులు 12వ తేదీనుండి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తమ్మిన పోతరాజు 5 వ తేదీ నుండి నిరశన దీక్ష చేస్తున్న విషయం పాఠకులకువిదితమే.

నారింజరసాన్ని శ్రీ పోతరాజుకు శ్రీ చల్లపానిప్రకాశరావు, శ్రీ టి. వెంకటేశ్వరరావుకు శ్రీ పెల్లంకి సుబ్బారావు, శ్రీ బెల్లపు శ్రీరాములుకు శ్రీ చలసాని వెంకటరత్నం, శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజుకు, శ్రీ బండారు కనకారావు, శ్రీ కాగితాల కృష్ణమూర్తికి శ్రీ యస్. వెంకటేశ్వరరావు, శ్రీ లంకా గోవిందరాజులుకు శ్రీ యస్. వి. రంగారావు, శ్రీ ఆమంచర్ల లక్ష్మణస్వామికి శ్రీ బూరాడ సీతారామయ్య, శ్రీ చిగటాపు కనకయ్యకు శ్రీ కె. సూర్యనారాయణమూర్తి, శ్రీ బత్తా రాములుకు శ్రీ టి. అన్నారావు అందించారు.

అంతకుముందు సబ్‌కలెక్టరు కార్యాలయంనుండి మూడువేలమంది ప్రజలు శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రభృతులను ఊరేగింపుగా న్యూఇండియా హోటల్ వద్దగల సభాస్థలికి తీసుకొని వచ్చారు.

ఊరేగింపుకు ముందుభాగాన శ్రీ దాసరి నాగభూషణరావు, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ బండారు కనకారావు, శ్రీ యస్. వెంకటేశ్వరరావు, శ్రీ యస్. వి. రంగారావు, శ్రీ చలసాని వెంకటరత్నం, శ్రీ కె. సూర్యనారాయణమూర్తి, శ్రీ పెల్లంకి సుబ్బారావు శ్రీ యార్లగడ్డ సుబ్బారావు మొదలగువారు నడిచారు.

నిరశన వ్రతులకు పలువురు ప్రజలు పూలమాలలు వేశారు.

ఊరేగింపు అనంతరం ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన న్యూ ఇండియా హోటలు వెంటనున్న పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావుప్రసంగిస్తూ, మాసంరోజులుగా పట్టణ కమ్యూనిస్టు సమితి కిలో బియ్యాన్ని 61 పైసలకు అమ్మించాలని ఆందోళన జరుపుతూ వచ్చిందని, గత్యంతరంలేక చిట్టచివరికి తాము నిరాహార దీక్షకు పూనుకోవాల్సి వచ్చిందని అన్నారు.

ప్రజానీకం కోర్కెపై తాము సాగిస్తున్న నిరాహారదీక్షను బలపర్చుతూ, ఆ కోర్కెను సాధించడానికి పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి. పోతరాజు ప్రభృతులు నిరాహారదీక్షను సాగించడం, ఈ ఉద్యమం ఐక్యంగా సాగించడం వలన, ఈ ఉద్యమానికి ప్రజానీకం చూపిన చొరవ వలన విజయాన్ని సాధించగలిగామని, ఇకముందు కూడ ప్రజల సమస్యలపై ఐక్య పోరాటాల్ని సాగించవలసిన అవసరమున్నదని ఆయన తెలిపారు.

అధ్యక్షులు శ్రీ బూరాడ సీతారామయ్య ప్రసంగిస్తూ, నేడు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా సాగించినపోరాటం ద్వారానే విజయం సాధించామని, భవిష్యత్తులో కూడ ఐక్య ఉద్యమాల ద్వారా కాంగ్రెసు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఓడించాలని తెలిపారు.

అక్టోబరు చివరి వారంలో ఆంధ్రప్రదేశ్ బంద్‌ను ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, ఇతర ప్రజాతంత్ర పక్షాలు, విపక్ష కార్మిక సంఘాలు సమర్థిస్తున్నాయని బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

కానన సమ్మేళనం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా జరిపిన ఈ పోరాటం దాదాపు చరిత్రలో నాందీప్రస్తావన అన్నారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు మాట్లాడుతూ, నేటి విజయానికి విజయవాడలోని 3 లక్షల ప్రజానీకంలో 2 లక్షల 99 వేల 999 మంది సంతోషపడుతారని, ప్రజానీకం పోలీసులను కూడా లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్నారని, ప్రజలందరి సమస్య మీద ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఈ ఉద్యమాన్ని ఐక్యంగా నడిపాయని అన్నారు.

ప్రజానీకం అభిమతానికి వ్యతిరేక పాత్ర వహిస్తూ, కిలో బియ్యాన్ని 73 పైసలకు అమ్మిస్తానని విష ప్రచారం చేస్తున్న శ్రీ జి. యస్. రాజును ఇది చెంపపెట్టు అని అన్నారు.

ప్రస్తుతం నెలకొన్న ఐక్యత చిరకాలం వర్ధిల్లాలని ఆయన తన హృదయ పూర్వక వాంఛను వ్యక్తం చేశారు.

శ్రీ మాలెంపాటి భాస్కరరావు మాట్లాడుతూ జీవన్మరణ పోరాటం భవిష్యత్తులో జరుగుతుందని తెలిపారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ప్రతి ప్రజా సమస్యమీద పోరాటం సాగిస్తే ప్రభుత్వ దుష్ట విధానాలను, దమన నీతిని ఎదుర్కొగలమని తెలిపారు.

తరువాత శ్రీ టి. పోతరాజు ప్రసంగిస్తూ ప్రతి చిన్న సమస్యమీదకూడ ఐక్యపోరాటం సాగించాలని సమైక్య పోరాటాన్ని కానవే వాళ్ళుకూడ ఇంగ్లీకాకపోయినా రేపైనా అందుకు అమోదించాల్సి వుంటుందని. అంతకు తప్ప వేరేమార్గం లేదని తెలిపారు.

ఐక్యసంఘటనలో చీలికలు అసంభవం

యస్.యస్.పి. నాయకుని ప్రకటన

త్రిచూర్, అక్టోబరు 9

సీట్ల సర్దుబాట్ల విషయమై శ్రీ నంబూద్రిపాద్ తదితర ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసిన బహిరంగ ప్రకటనలవల్ల ఉత్పన్నమయిన వాదోపవాదాల ఫలితంగా కేరళ కాంగ్రెసేతర ఐక్య సంఘటనలో ఎటువంటి చీలికలు రాబోవని యస్. యస్. పి. చైర్మన్ శ్రీ దామోదరన్ పిల్లై నేడు పత్రికల వారితో అన్నారు.

అక్టోబరు 12 వ తేదీ సమావేశంలో సీట్ల సర్దుబాటు సమస్యను పరిష్కరించుకోగలమనీ ఆయన అన్నారు.

ఐక్య సంఘటన పేరు స్వరూపం. ఎన్నికలలో అవలంబించవలసిన విధానం వగైరా అంశాలపై తుది నిర్ణయం చేస్తామని ఆయన చెప్పారు.

ప్రదర్శనకు చండీఘర్ విద్యార్థుల పిలుపు

చండీఘర్, అక్టోబర్ 9

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియానా రాష్ట్రాలలో విద్యార్థులపై పోలీసుభూతుకాలకు నిరసనగా అక్టోబరు 11న నిరసన ప్రదర్శనలు జరుపవలసిందిగా చండీఘర్ విద్యార్థి యుక్త కార్యావరణ సంఘం నేడు పిలుపు ఇచ్చింది.

7 వ తేదీన విజయవాడలో జరిగిన ఊరేగింపు

ఉత్తరప్రదేశ్‌లో నిత్యకృత్యమైన పోలీస్ కాల్పుల్లో ఇద్దరి మృతి

33 మందికి గాయాలు; ప్రతాప్‌ఘర్ జిల్లాలో దుర్ఘటన

లక్నో, అక్టోబరు 9

ఉత్తరప్రదేశ్‌లో నిత్యకృత్యంగా పరిణమించిన పోలీసు కాల్పుల్లో నిన్న రాత్రి ఇద్దరు చనిపోయారు. 33 మందికి గాయాలు తగిలాయి ప్రదర్శన జరుపుకున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరిపారు చనిపోయిన ఇద్దరిలో ఒకరు, గాయపడ్డవారిలో 12 మంది విద్యార్థులున్నారు.

ప్రతాప్‌ఘర్ జిల్లాలోని కుండాలో ఈ దుర్ఘటన జరిగింది. రెండువేలమంది విద్యార్థులు ఊరేగింపుగా మెయిన్ పోలీస్ స్టేషన్‌పై దాడిచేశారనీ, పోలీసులపై రాళ్ళు రువ్వారనీ, పోలీసులు ఆత్మ రక్షణకై కాల్పులు జరిపారనీ అధికారుల కథనం

విద్యార్థులు రైల్వే ఆస్తిని కొంత ధ్వంసం చేశారని కూడా పోలీసులు అంటున్నారు.

డెహ్రాడూన్‌లో విద్యా సంస్థల మూత

డెహ్రాడూన్‌లోని రెసిడెన్షియల్ పాఠశాలలు తప్ప, మిగతా విద్యా సంస్థలన్నిటిని మూసివేశారు. నగరంలో శాంతి నెల్పడానికై తాను ఈ చర్య తీసుకోవలసి వచ్చిందని జిల్లా మేజిస్ట్రేటు అన్నారు.

డి. ఎ. వి కళాశాల హాస్టల్‌నుండి వెళ్ళిపోవలసిందిగా జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు. వారు ఇళ్ళకు వెళ్ళిపోవడానికి ప్రిన్సిపాల్ ఎద్యార్థులకు అనుమతి ఇచ్చారట.

అనేక మంది విద్యార్థి నాయకులపై అధికారులు అరెస్టు వారెంట్లు జారీచేశారు. కాని వారు ఎట్టుబడలేదు.

కొంటున్న దర్యను హోంమంత్రి నందా ఏవరించారు.

విశ్వవిద్యాలయాల వ్యవహారాల్లో ప్రభుత్వం తీసుకోవలసినంత శ్రద్ధ తీసుకోవడం లేదని కొంతమంది సభ్యులు అభిప్రాయపడ్డట్లు తెలుస్తోంది.

"రాజకీయ కారణాలవల్ల" నియమించబడిన కొంతమంది వైస్ ఛాన్సలర్ల నియామకాన్ని వారు విమర్శించినట్లు తెలుస్తోంది. వైస్ ఛాన్సలర్లుగా ఐ. ఎ. ఎస్, ఐ. సి. యస్.లను నియమించడం పరిపాటిగా, విద్యా వేత్తలలోని శక్తి వృధాఅవుతోందని కూడా తెలియజేశారు.

కొంతమంది దుర్మార్గులు యీ పనులు చేశారని ప్రధానమంత్రి ఆరోపించినట్లు తెలుస్తోంది. పోలీసులు జరిపిన అత్యాచారాలకు అత్యంతరం తెలియజేసి, "అనుభవం లేని" పోలీసు అధికారులు కొన్నిచోట్ల విశ్వవిద్యాలయ ఆవరణలోకి ప్రవేశించడం వల్ల పరిస్థితులు మరింత ప్రమాదకరంగా తయారవుతున్నాయని ఒక సభ్యుడు చెప్పినట్లు తెలుస్తోంది.

విజయవాడ ప్రజానీకానికి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అభినందనలు

విజయవాడ, అక్టోబరు 9

ఈ ఉద్యమాన్ని అన్నివిధాల బలపర్చిన విజయవాడ ప్రజానీకానికి అభివందనలు తెలుపుతూ పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఆయన ఇలా తెలిపారు:

"దురదృష్టవశాత్తూ విశ్వాసం అధికధరను 61 పైసలకే తగ్గించి అమ్మించాలని ప్రజానీకంయొక్క కోర్కెను సాధించుటకు ప్రదర్శనలు, బహిరంగ సభలు వగైరా కార్యక్రమం సఫలం కాకపోవడంతో అక్టోబరు 1 నుండి పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున నేను, శ్రీయుతులు బెల్లపు శ్రీరాములు, లంకా గోవిందరాజులు, కాగితాల కృష్ణమూర్తి, అమరావు లక్ష్మణస్వామి, చిదిరావు కనకయ్యలు నిరాహారదీక్ష ప్రారంభించక తప్పని పరిస్థితులు చేర్పడ్డాయి.

అధికారుల మొండి వైఖరి మూలంగా ఇదే కోర్కెను సాధించుటకు 5 వ తేదీ నుండి పికెటింగు చేసి ఉద్యమాన్ని ఉధృతపరచుటకు పట్టణ కమ్యూనిస్టు సమితి కృషి చేసింది.

ఈ సమస్యపై పట్టణంలోని ఇతర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేసిన ఫలితంగా పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కూడా ఈ ఉద్యమాన్ని బలపర్చుతూ, అందులో చేరుటకు అంగీకరించి ఈనెల 5 వతేదీనుండి పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు, సభ్యులు శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, బత్తా రాములు నిరాహారదీక్షను ప్రారంభించడం ద్వారా ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకవెళ్ళడానికి తోడ్పడింది

7 వ తేదీ నుండి వారు కూడ పికెటింగు కార్యక్రమంలో చేరి అధికారులపై తీవ్రమైన వత్తిడి తెచ్చుటకు, ప్రజలలో సంచలనం కలిగించుటకు పోరాటం చేసినందుకు వారికి అభినందిస్తున్నాం.

అయితే కృషి, ఆందోళన పరిణామంగా ఈ రోజున అధికారులు 61 పైసలకు కిలో బియ్యం (అన్నిరకాలు) అక్టోబరు 10 వ తేదీ నుండి అమ్ముటకు అంగీకరించారు.

ఇది ప్రజలకు, ప్రజాసంఘాలకు ఒక విజయం. పరిమితమైన ఈ విజయాన్ని

(మిగతా 5 వ పేజీలో)



గుంటూరు పట్టణంలో 7 వ తేదీన జరిగిన ఉద్యోగుల, కార్మికుల ప్రదర్శన దృశ్యాలు

ఒకే రోజున ఆరు అమెరికన్ విమానాల కూల్చివేత

ఉత్తరవియత్నాంబలగాల సాధించిన ఘన విజయం

హనోయి, అక్టోబరు 9

ఉత్తర వియత్నాం సైన్యాలు తమ భూభాగంమీద దాడికోసం వచ్చిన అమెరికా విమానాలలో ఆరింటిని నిన్న ఒకే ఒక్కరోజున కూల్చివేశాయి

ఇప్పటివరకు ఉత్తర వియత్నాంపై కూల్చివేయబడిన అమెరికన్ విమానాలసంఖ్య 1,497 కు చేరింది అని హనోయి రేడియో ప్రకటించింది.

విమాన యుద్ధం

21 నిముషాలలో హనోయి, హైఫాంగ్ ప్రాంతాలలో తమ విమానాలకు ఉత్తర వియత్నాం విమానాలకు మధ్య కొంతసేపు యుద్ధం జరిగిందని అమెరికా సైనిక ప్రవక్త నేడిక్కడ తెలియజేశారు.

విమాన వాహక నౌకల నుండి ఉత్తర వియత్నాంపై దాడి చెయ్యగా తమ విమానాలకు ఉత్తర వియత్నాంకు చెందిన మిగ్ విమానాలు ఎదుర్కొన్నాయనీ, యుద్ధంలో తమ విమానం ఒకటి కూల్చివేయబడిందనీ, తాము చెందిన విమానాలు కూల్చామనీ అతను చెప్పాడు. తమ విమాన దోపిడీకు కనీస నష్టం లేదని అన్నాడు.

ఆంధ్రా బంద్ సన్నాహాలు

విజయవాడలో ప్రజాసమర సమితి ఏర్పాటు

విజయవాడ, అక్టోబరు 9

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆంధ్ర ప్రదేశ్ బంద్ సందర్భంగా విజయవాడ పట్టణంలో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నేడిక్కడ జరిగిన సన్నాహక సదస్సులో ఒక ప్రజా సమరసమితిని ఏర్పాటుచేశారు

ఈ బంద్ సన్నాహక సదస్సు ఇక్కడ రామమోహన లైబ్రరీ హాలులో నేటి ఉదయం గం. 10 లకు జరిగింది. ఈ సదస్సులో ఉభయకమ్యూనిస్టుపార్టీలు, సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రతినిధులు విపక్ష ప్రజాసంఘాలు, విద్యార్థి, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈసమస్యనిర్వాహకులు యస్.యస్.పి.నాయకులు శ్రీ తుమ్మలచౌదరి, పట్టణ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

తీర్మానాలు

ప్రధాన తీర్మానాన్ని శ్రీ బూరాడ సీతారామయ్య ప్రతిపాదించారు. హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రజా సమర సమితి అంగీకరిస్తూ, చేసిన నిర్ణయాలు తీర్మానాన్ని ఈ సమస్త ఏకగ్రీవంగా అంగీకరిస్తూ తీర్మానించింది.

విజయవాడ పట్టణ ప్రజాసమర సమితికి

(మిగతా 5 వ పేజీలో)

విద్యార్థులదే దౌర్జన్యమంటు

కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 9

ప్రస్తుతం దేశంలోని విద్యార్థులలో వ్యక్తమౌతున్న అసంతృప్తికి సంబంధించిన వివిధ కారణాలపై కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ సుదీర్ఘ గంటసేపు చర్చలు జరిపింది.

విద్యార్థుల ఆందోళనలో కొన్ని వామపక్ష ప్రతిపక్ష పార్టీలకు, జాతీయ పార్టీలకుగల పాత్రపైన, విద్యార్థుల కోర్కెల పరిశీలనకు, శీఘ్రగతి యంత్రాంగాన్ని నియమించవలసిన అవసరం గురించి, కాంగ్రెసుకు విద్యార్థులకు సుదృఢసంబంధాలు లేకపోవడం వగైరా అంశాలపై వారు చర్చించారు.

విద్యార్థుల సమస్యలను అవగాహన చేసుకొని, వాటిని సానుభూతితో పరిష్కరించాలని అత్యధిక సంఖ్యాకులు అభిప్రాయం వెలిబుచ్చారు. అదే సమయంలో వారు విద్యార్థుల చర్యలను హింసాపూరితమైనవని ఖండించారు.

హింసను నిర్మూలించవలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చెయ్యాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో విద్యార్థులపై కాల్పులు జరిపిన ప్రాంతాల పరిస్థితులను తెలుసుకోవడానికి కొంతమంది సభ్యులను పంపాలనుకూడా నిర్ణయించింది.

పరిస్థితి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు అన్నిటిని కార్యవర్గం నేడిక్కడ తెలియజేశారు.

మణిపూర్‌వద్ద నాగా తిరుగుబాటుదారు మరణం

ఇంఫాల్, అక్టోబరు 9

మణిపూర్‌లోని కాంచంలోయకు సమీపంగా గ్రామ వాలంటీర్లు, కేంద్రప్రభుత్వ రిజర్వు పోలీసులు, నాగాతిరుగుబాటుదారులకు మధ్య అక్టోబరు 5 న జరిగిన పోరాటంలో ఒకనాగా తిరుగుబాటుదారు, ఒక పౌరుడు చనిపోయారని యిక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది.

నాగా తిరుగుబాటుదారులు జరిపిన కాల్పులలో ఆ పౌరుడు చనిపోయినట్లు కూడా పై సమాచారంద్వారా తెలుస్తోంది.

మైసూరు - మహారాష్ట్రీ సరిహద్దు వివాదం:

కమిషన్ వేయాలని కాంగ్రెస్‌పార్టీసిఫార్సు

మైసూరు - కేరళసరిహద్దు వివాదంపైకూడవిచారణ

పరిశీలనాంశాల నిర్ణయాధికారం కమిషన్‌కే దఖలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9

మైసూరు-మహారాష్ట్రీలకు, మైసూరు- కేరళ రాష్ట్రాలకు మధ్య సరిహద్దు వివాదాలను గురించి విచారణ జరపడానికి ఒక కమిషన్‌ను నియమించ వలసిందిగా కాంగ్రెస్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది తాను పరిశీలించవలసిన అంశాలనుకూడా కమిషనే నిర్ణయించుకోవాలనీ, కమిషన్ నిర్ణయాన్ని యావన్మందీ శిరసావహించాలనీ కార్యవర్గ సమావేశానంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

మైసూరు- మహారాష్ట్రీ సరిహద్దు సమస్యను- ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించి పరిష్కరించుకోవాలని లోగడ కార్యవర్గం నిర్ణయించడం, కమిషన్ పరిశీల

(మిగతా 5 వ పేజీలో)

సమష్టి కార్యక్రమం అమలుకు సిద్ధాంత విభేదాలు అడ్డురావు

శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటన

బెంగుళూరు, అక్టోబరు 9

కేరళలోకాంగ్రెసును ఓడించడానికి ఎన్నికల సర్దుబాట్లు చేసుకొన్న ప్రతిపక్ష పార్టీలు, కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పిన తర్వాతతాము నిర్ణయించుకొన్న సమష్టికార్యక్రమాన్ని అమలు జరపడంలో సిద్ధాంత విభేదాలుఅడ్డురాకూడదని మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నొక్కి చెప్పారు.

కేరళలో కాంగ్రెసేతరప్రభుత్వం ఏర్పడితే అది సిద్ధాంత విభేదాల కారణంగా పడిపోదనీ, రోజువారీ పరిపాలనకు సిద్ధాంతాలకుఎట్టి సంబంధంలేదనీ నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో గోపాలన్ చెప్పారు.

కేరళలో ప్రతిపక్షపార్టీలు సమష్టి కార్యక్రమాన్ని ఎక్కగీసంగా అమోదించాయనీ, కాంగ్రెస్ అక్కడఅధికారంలోకిరావని తాము భావిస్తున్నామనీ ఆయన చెప్పారు. ఇతర రాష్ట్రాలలో ప్రతిపక్షపార్టీలు సమష్టి కార్యక్రమాన్ని యింతవరకు రూపొందించుకోలేదనీ, అక్కడ కాంగ్రెసేతర ప్రభుత్వాలను స్థాపించగలమనే దృఢవిశ్వాసంలేదనీఅన్నారు. కాని ఎన్నికల ముందుగానే యితరరాష్ట్రాల్లో కూడా సమష్టి కార్యక్రమాలు రూపొందించడానికి అవకాశం వుందని కూడా చెప్పారు.

అక్టోబరు 11 న ఎన్నికలకంటే ప్రతిపక్ష పార్టీలన్నీ సమావేశమై ఐక్యసంఘటన తరపున ప్రతిపార్టీ ఏన్నిస్థానాల్లో పోటీచేయవలసిందీ నిర్ణయించబడుతుందని చెప్పారు. ఈ నెలాఖరికి ఒప్పందం కుదురుతుందనీ, సమష్టి కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకున్న పార్టీలు విడిపోరాయని భావించలేదనీ అన్నారు. మలబారు ప్రాంతంలో కాంగ్రెసు గత ఎన్నికలలో గెల్చిన 2 సీట్లుకూడా ఈసారి గెల్చుకోలేదనీ, ఇతర ప్రాంతాల్లోకూడ కాంగ్రెస్ బలహీనంగానే వుందనీ తన పదిరోజుల పర్యటనతో తెలుసుకున్నట్లు ఆయన చెప్పారు.

అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థులు కలిసి పని చేస్తే విద్యార్థుల్లో వ్యాపించిన అసంతృప్తి పోతుందని చెప్పారు. విద్యార్థులలో అసంతృప్తిని పోలీసు దమనద్వారా పోగొట్టలేమనీ, అందువల్ల పరిస్థితులు మరింత తీవ్రతరం కాలుస్తాయనీ శ్రీ వి. కె. కృష్ణమేనన్ సరిగానే చెప్పారని అన్నారు.

ఖమ్మంలో 11 మంది టీచర్ల సస్పెన్షన్

ఖమ్మం, అక్టోబరు 9

విదేశ సహాయ పథకం క్రింద పనిచేస్తూ అయిన పాలపాటిని దుర్వినియోగం చేశారనే ఆరోపణపై ఖమ్మం జిల్లాలోని 11 మంది ఉపాధ్యాయులను సస్పెన్షన్‌లో వుంచామని జిల్లా పరిషత్తు కార్యదర్శి నిన్న నేడిక్కడ తెలియచేశారు.



విశాలాంధ్ర

విజయవాడ ప్రజా విజయం

మచిలీపట్నంలో 8 వ తేదీన కలెక్టరు అధ్యక్షతను సమావేశమైన కృష్ణాజిల్లా ఆహార కమిటీ మిల్లులనుండి బియ్యాన్ని సూటిగా చౌక డిపోలకు అందించాలనీ, లోగడ రేటుకు అనగా కిలో 1 కి 69 పైసలకు లోపుగా ప్రజలకు అమ్మించాలనీ తీర్మానించింది.

దీనితో బియ్యం ధరను కిలో 1 కి 69 పైసలకు తగ్గించాలని నెల రోజులుగా సాగించిన విజయవాడ ప్రజాందోళన ఘన విజయం సాధించింది. వుద్యమంలో పాల్గొన్న ప్రజలందరికీ ధన్యవాదాలు!

బియ్యం ధరలను తగ్గించాలని కోరుతూ కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సెప్టెంబరు నెలలో ప్రజాందోళన ప్రారంభించింది. జిల్లాలో వివిధ తాలూకాల్లో అధికధరల వ్యతిరేక ప్రదర్శనలు, బహిరంగ సభలు జరిగాయి, బంద్, హర్తాళ్లు జరిపి బందరు ప్రజలు బియ్యం ధరను కిలో 67 పైసలకు తగ్గించుకో గలిగారు.

కాగా ఆహారకార్పొరేషన్‌గోదాములనుండి బియ్యం సప్లయిచేస్తున్నందున కిలో 1 కి 80 పైసలకు తక్కువగా అమ్మే ఆస్కారమే లేదని ప్రభుత్వాధికారులు వితండవాదం చేస్తూవచ్చారు. సహేతుకమైన ప్రజల కోర్కెను అధికారులు ఖాతరు చేయనందువల్లనే అక్టోబరు 1 వ తేదీనుంచి విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వర్రావు నాయకత్వాన ఐదుగురు ప్రజాసేవకులు నిరాహారదీక్ష పూనవలసి వచ్చింది

ఈ దీక్ష ప్రారంభమైనప్పటి నుండీ వారం రోజులుగా ప్రజాందోళన తీవ్రరూపం దాల్చింది. బీద మధ్య తరగతి ప్రజలు పూరేగింపుగావచ్చి దీక్షాబద్ధులను పరామర్శించడం, సబ్ కలెక్టర్ ఆఫీసు ముందు పికెటింగు చేయడం నిత్యకృత్యమయ్యాయి అక్టోబరు ఐదవ తేదీనుండి పట్టణ కమ్యూనిస్టు కమిటి (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు నాయకత్వాన మరో దళం నిరాహారదీక్షను ప్రారంభించింది. అదే రోజున పోలీసులు అనవసరంగా జోక్యం కలిగించుకుని శాంతి యుతంగా పికెటింగ్ చేస్తున్న వాలంటీర్లు వందమంది ని అరెస్టుచేయడంతో వుద్యమం మరింత తీవ్రరూపం ధరించింది.

పికెటింగ్ చేస్తున్న వాలంటీర్ల పై పోలీసుల లాఠీచార్జీవల్ల 7 వ తేదీన వుద్యమం పతాక స్థాయి నందుకుంది. ఎనిమిది వందలకు పైగా వాలంటీర్లను అరెస్టుచేశారు. నగరమంతా రిజర్వు పోలీసు వాన్లహంగామా ఎక్కువయింది.

అదే రోజున పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు తాము జిల్లా కలెక్టరుతో సంప్రదించామనీ, కిలో 72 పైసలకు అమ్మడానికి ఒప్పించామనీ ప్రకటనచేశారు. ఏ సందర్భంలోను 69 పైసలకు అమ్మడం సాధ్యంకాదన్న ధోరణిని వెల్లడించారు. దానిలో కాంగ్రెసుపార్టీ ఈ సమస్యను తమ ప్రతిష్ఠకు గీటురాయిగా తీసుకోబోతున్నదా అనే సందేహం కలిగింది.

కాని అలా జరుగలేదు. జిల్లా ఆహారకమిటీ సహేతుకమైన తీర్మానం చేసి, విజ్ఞత ప్రదర్శించినందుకు హర్షంవెల్లడించుతున్నాం. తమ అభీష్టాన్ని సాధించుకున్న విజయవాడ పౌరులందరినీ అభినందించుతున్నాం.

ఈ వుద్యమంలో పాల్గొన్న ప్రజలందరికీ, పికెటింగ్‌లోపాల్గొని అరెస్టులకు గురైన మహిళలకు, పురుషులకు, లాఠీఛార్జీలో గాయపడిన సోదరులందరికీ మా ఎన్నో వాదాలర్పించుతున్నాము.

ప్రజల న్యాయమైనకోర్కెలను సాధించడానికి ఐక్యపుద్యమం ఎంత అవసరమో ఈ వారం రోజులుగాసాగిన విజయవాడ ఘటనలు ప్రత్యక్షంగా నిరూపించాయి అదే సంగతిని నిరాహార దీక్షానంతరం జరిగిన బహిరంగసభలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ఉపన్యాసకులు పేర్కొనడం హర్షదాయకం.

పాలక వర్గం చేస్తున్న అన్యాయాలను తొలగించాలన్నా, ప్రజా భిష్టాలను నెరవేర్చుకోవాలన్నా ఐక్యకార్యాచరణఅవసరం అలాగే అవినీతికి లంచగొండితనానికి ప్రఖ్యాతి వహించిన ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నా ప్రజా శ్రేయస్సు కోరే అభ్యుదయశక్తులన్నీ ఐక్యసంఘటనగా ఏర్పడటం తక్షణ కర్తవ్యం.

బియ్యంధర తగ్గింపుకొరకు జరిగే వుద్యమంలో ఐక్యకార్యాచరణకు పూనుకోవడంద్వారా విజయవాడ పట్టణసమితి కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టుకమిటి కార్యదర్శి శ్రీ తమ్మినపోతరాజుగార్లుపై సత్యాన్ని నిరూపించారు. అందుకు వారికి హృదయపూర్వక అభివందనలు తెలుపుతున్నాం.

విజయవాడ ఐక్యాందోళన గుణపాఠంనుంచి ఉత్తేజితులైన కామ్రేడ్సందరూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెసుపార్టీని ఓడించేందుకు ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య ఒప్పందానికున్న ప్రాముఖ్యతను గుర్తించగలరనీ, నిరంతరాయంగా అందుకొరకు కృషి చేయగలరని ఆశించుతున్నాం.

భూమిశిస్తు రద్దు చేయటం చాలా క్లిష్టమైన పనట! శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 8

భూమిశిస్తును రద్దు చేయటం అన్నది చాలా చిక్కులతో కూడిన సమస్యని మద్రాసునుంచి తిరిగివచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికల వారితో అన్నారు.

వచ్చే ఏడాది అనుసరించవలసిన ఆహార విధానం గురించి చర్చించడానికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మద్రాస్‌లో ఏర్పాటు చేసిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి బ్రహ్మానందరెడ్డి మద్రాసు వెళ్ళారు.

భూమిశిస్తు, నీటితీరువా, ఇతర సెస్సులు అన్నీ కలిపి ప్రస్తుతం రైతులవద్ద వసూలు చేయటం జరుగుతున్నదని అన్నారు.

రైతుదగ్గర నుండి కేవలం భూమి పన్నుగా వసూలు చేసే మొత్తం, వసూలు చేయడానికి అయ్యే ఖర్చులకి చాలనిమాట వాస్తవమేనని అన్నారు. అందువల్ల సమగ్రంగా పరిశీలన జరగనిదే భూమిశిస్తు రద్దు గురించి ఒక నిర్ణయానికి రావటం తగదని చెప్పారు. ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం ఆలోచించుతున్నా. ఎన్నికల తర్వాత ఏర్పడిన ప్రభుత్వం ఏ నిర్ణయం చేసినా సమంజసంగా వుంటుందని అన్నారు.

పిఠాపురం ఉప్పుఫ్యాక్టరీని నల్లవ ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరటానికి త్వరలో తాను ఢిల్లీ వెళ్ళుతున్నానని చెప్పారు.

నాగార్జునసాగరుమీదుగా ఒంగోలునుంచి హైదరాబాద్‌కు, కొత్తగూడెంనుంచి కోస్తాదేశపు, బలివల నుండి భద్రాచలంకు రైలు మార్గాల నిర్మాణాసాధ్యతకు గురించి కేంద్ర రైల్వేమంత్రి పాటిల్‌కు లేఖ వ్రాస్తున్నానని అన్నారు.

ఢిల్లీలో ఇండోనేషియా ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, అక్టోబరు 9

భారతదేశంలో పర్యటించడానికి ఇండోనేషియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఒకటి ఈరోజు ఢిల్లీ వచ్చింది.

నాలుగోతేదీ కాహిరదేశంలో పర్యటించి, ఈ ప్రతినిధివర్గం రాష్ట్రపతిని, ప్రధానిని కలుసుకుంటుంది.

తరువాత ఆగ్రా వెళుతుంది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిని విశ్వజిత్ సింగ్‌ను, విదేశీవ్యవహారాల మంత్రిని ప్రతినిధివర్గ సభ్యులు కలుసుకుంటారు.

రూపాయి విలువ తగ్గింపు: ప్రణాళికపై దారుణప్రభావం

ఈ వ్యాసములో నాల్గవ పంచవర్ష ప్రణాళికను గురించి, దాని లోటుపాటులను గురించి సమీక్ష చేయటంలేదు. రూపాయి విలువ తగ్గింపువలన మన ఆర్థిక విధానానికి ప్రత్యక్షంగా, వెంటనే, కలిగే తీవ్ర నష్టాలను ప్రణాళికకు అన్వయించి చూపటమే నా ఉద్దేశ్యము, అలా చూపినప్పుడే రూపాయి విలువ తగ్గింపువలన దేశానికి జరిగిన ఘోర నష్టాన్ని స్పష్టంగా, సులభంగా చూడగలుగుతాము.

నాల్గవప్రణాళికను గురించి అనేక చర్చలు జరిగాయి. ప్లానింగ్ కమిషన్, జాతీయ అభివృద్ధి సమితి, ప్రభుత్వము - అనేకసార్లు చర్చించాయి, ప్లాను చిన్నదిగావుండాలా? లేక పెద్దదా? అయితే ఎంత పెద్దగా వుండాలి. పెద్దదైతే డబ్బు ఎవటనుంచి వస్తుంది? విదేశీ మారకం

మొత్తము పెట్టుబడులు రు 21500-22500 కోట్ల మధ్య వుండాలని అంచనావేశారు.

నాల్గవప్రణాళిక ముసాయిదా

తర్వాత 1965 సెప్టెంబరులో జరిగిన జాతీయ అభివృద్ధి సమితి సమావేశములో "నాల్గవ ప్రణాళిక-వనరులు. పెట్టుబడులు, కార్యక్రమాలు" అనే ఒక నివేదికను ప్రణాళికాసంఘము ప్రవేశపెట్టినది. దీని నాల్గవ ప్రణాళిక చిత్తుఅని చెప్పవచ్చును.

ఇందులో నివరాలన్నిలేకపోయినా ప్రధాన విషయాలన్ని వున్నాయి. ప్రభుత్వ రంగంలో రు 14500 కోట్లు, ప్రయివేటు రంగములో రు 6980 కోట్లు, మొత్తముమీద 21480 కోట్లు పెట్టుబడి ఉండాలని ఇందులో ప్రతిపాదించారు. ఈ పెట్టుబడిపై వివిధ రంగాలలో సాధించవలసిన అంచనాలన్నిటిని తయారు చేశారు.

శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి ఎం. పి.

మనకు కావలసినంత ఏవిధంగా సాధ్యమవుతుంది? దీనికోసం మన ఎగుమతులు ఎలా పెంచాలి? ఇలా ఈ సమస్యలపై చాలాకాలంగా చర్చలు జరుగుతూ వచ్చాయి. ప్రభుత్వం ఎట్టకేలకు తన పాతపంథాలోనే నాల్గవప్రణాళికను తయారుచేసినది. దేశంలో గుప్త పెట్టుబడిదారి అనుకూల విధానాలు, విదేశీ గుప్త పెట్టుబడులసహాయంపై పూర్తిగా ఆధారపడే విధానాలు చేపట్టినది. అందువలననే నాల్గవ ప్రణాళిక అనేక తీవ్ర వైరుధ్యాలతో నిండివున్నది.

మొదట 1964 అక్టోబరులో నాల్గవ ప్రణాళికపై మెమోరాండమును ప్లానింగు కమిషను తయారుచేసినది. ఈ మెమోరాండములో నాల్గవ ప్రణాళిక నడే.

కాని తర్వాత రూపాయి విలువ తగ్గింపబడినది. ఇందువలన ప్రణాళికా అంచనాలలో తీవ్ర మార్పులు తీసుకరావలసిన పరిస్థితి లేర్పడ్డాయి. దీని కనుగుణ్యంగా పై అంచనాలను అవసరమైన మార్పులతో 1966 ఆగస్టులో నాల్గవ ప్రణాళికా చిత్తును సవివరంగా తయారుచేసి పార్లమెంటుకు సమర్పించారు.

ఇందులో ప్రభుత్వ రంగంలో రు. 18000 కోట్లు ప్రయివేటు రంగములో రు. 7750 కోట్లు మొత్తము రు. 23750 కోట్లు పెట్టుబడి ఉండాలని సూచించారు. పెట్టుబడులలో ఈ పెరుగుదల కేవలము రూపాయి విలువ తగ్గించుట వలన ఏర్పడినది. ఇందువలన ప్రణాళికా అంచనాలలో తీవ్ర మార్పులు తీసుకరావలసిన పరిస్థితి లేర్పడ్డాయి. దీని కనుగుణ్యంగా పై అంచనాలను అవసరమైన మార్పులతో 1966 ఆగస్టులో నాల్గవ ప్రణాళికా చిత్తును సవివరంగా తయారుచేసి పార్లమెంటుకు సమర్పించారు.

ఇందులో ప్రభుత్వ రంగంలో రు. 14500 కోట్లు, ప్రయివేటు రంగములో రు 6980 కోట్లు, మొత్తముమీద 21480 కోట్లు పెట్టుబడి ఉండాలని ఇందులో ప్రతిపాదించారు. ఈ పెట్టుబడిపై వివిధ రంగాలలో సాధించవలసిన అంచనాలన్నిటిని తయారు చేశారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక (చిత్తు) పెట్టుబడులు కోట్ల రూపాయలలో

	రూపాయివిలువ తగ్గింపుకు పూర్వము (నాల్గవ ప్రణాళికా వనరులు పెట్టుబడులు, కార్యక్రమాల నివేదిక 1965 సెప్టెంబరులో తయారుచేసిన చిత్తు).	రూపాయి విలువ తగ్గింపు తర్వాత. (పార్లమెంటుకు సమర్పించిన ప్రస్తుత చిత్తు ప్రణాళిక.
ప్రభుత్వ రంగము	14500	16000
ప్రైవేటు రంగము	6980	7750
మొత్తము	21480	23750

నాల్గవ ప్రణాళిక-వనరులు పెట్టుబడులు కార్యక్రమాల నివేదికలో ప్రతిపాదించిన పెట్టుబడులే రూపాయి విలువ తగ్గింపువలన పెరిగాయి. ఈ పెరిగిన పెట్టుబడులలో తయారుచేసినదే ప్రస్తుతము పార్లమెంటుకు సమర్పించిన నాల్గవచిత్తు ప్రణాళిక. కేవలము రూపాయి విలువ తగ్గింపువల్లనే పెట్టుబడులు రు. 21430 కోట్ల నుండి రు. 23750 కోట్లకు పెరిగాయి. అంటే మొత్తము రు. 2270 కోట్లు పెరిగాయి.

రూపాయివిలువ తగ్గింపు తొలి ఫలితం

ఇంకేమి? రూపాయి విలువ తగ్గింపువలన మన ప్రణాళిక పెట్టుబడులు దాదాపు పెరిగాయి కదా? ఇంతవరకు దేశంలో అందరూ పెద్ద ప్రణాళిక కావాలని ఆందోళన చేశారుకదా?

కోట్ల రూపాయలలో

నాల్గవ పంచవర్ష ప్రణాళికకు కావలసిన విదేశీ మారకము	రూపాయి విలువ తగ్గించుటకు ముందు మారకపు రేటు ప్రకారం	రూపాయి విలువ తగ్గించిన తర్వాత మారకపు రేటు ప్రకారము
1. ప్రణాళికా ప్రాజెక్టులకోసం	2765	4341
2. అప్పులు తీర్చడానికిగాను కేటాయించినది	800	1256
3. నేరుగా ప్రైవేటు పెట్టుబడిదారులకు కావలసినది	435	683
మొత్తము	4000	6280
రూపాయి విలువ తగ్గింపు వలన పెరిగినది		4000
		2280
1. ఇదిగాక ఏ. యల్. 480 క్రింద రూపాయి విలువలోనే డబ్బు రుణం (రూపాయి విలువ తగ్గింపు వలన దీనిలో మార్పురాదు)	360	360

రూపాయి విలువ తగ్గింపు తర్వాత విదేశీ మారకములో వచ్చిన మార్పువృష్ట్యా. రెండుసార్లు తయారుచేసిన చిన్న ప్రణాళికలను పోల్చిచూసిన దేశానికి జరిగిన నష్ట మేమిటో అర్థమవుతుంది.

అమాంతంగా పెరిగిపోయిన విదేశీ ద్రవ్యం విలువ

రూపాయి విలువ తగ్గింపు వలన అదే విదేశీమారకమునకు మనము రు. 2280 కోట్లు జాస్తిగా చెల్లించవలసి వచ్చినది. ఆ మేరకు మనప్రణాళికా పెట్టుబడి పెరిగినది. ఆమేరకు మన విదేశీఋణము పెరుగుతుంది.

నిజంగా రూపాయి విలువ తగ్గింపువలన పెరిగిన ఈ పెట్టుబడుల పెరుగుదల వలన మనము సాధించే దేమిటి? మన దేశానికి ఇంకొక రు. 2280 కోట్ల ఋణము మాత్రము పెరిగినది. అంతేకాని ప్రణాళిక దేశంలో సాధించవలసినఉత్పత్తిలక్ష్యాలుపెరుగుటలేదు సరికదా అనేక రంగాలలో ఉత్పత్తి లక్ష్యాలను తీవ్రంగా తగ్గించి వేశారు! దీనివల్ల రూపాయి విలువ తగ్గింపువలన ఒక వైపున మన ప్రణాళికా పెట్టుబడుల పెరుగుదల, రెండవవైపున ప్రణాళికా ఉత్పత్తి లక్ష్యాల తగుగుదల చూచినట్లయితే మన దేశానికి జరిగిన ఘోరనష్టము మనకుఅర్థమవుతుంది: ప్రణాళికకు కావలసిన వనరుల సేకరణకై యితరదేశాలకు ప్రజలపై మోసిన అప్పుల భారముగాక అదనంగా సుమారు 3000 కోట్ల రూపాయల అప్పులు విదేశీ బకుతాయని సూచించారు. మూడవ ప్రణాళికలను వదాన్నబట్టి (రు 1710 కోట్ల మూడనకు రు 2380 కోట్లు పరూపుచేశారు.) రూపాయి విలువ తగ్గింపువలన పెరిగిన భారలనుబట్టి పప్పుల భారం యింతకంటె చాలా జాస్తి విస్తారనటములో ఎలాంటి సందేహము లేదు.

ఇంతవరకు రూపాయి విలువ తగ్గింపు వలన ప్రణాళికా పెట్టుబడి, తద్వారా మన విదేశీ ఋణము ఏ విధంగా పెరిగాయో చూశాము. రెండోవైపు అనేక రంగాలలో సాధించవలసిన ఉత్పత్తి లక్ష్యాలను ఎలా తగ్గించివేశారో చూద్దాము.

వ్యవసాయ రంగంలో ఉత్పత్తిరేటు తగ్గేప్రమాదం

వ్యవసాయాభివృద్ధికి ఆహార వస్తువుల వుత్పత్తికి ప్రత్యేక ప్రాముఖ్యత యివ్వటానికి ప్రయత్నిస్తు వచ్చారు. వ్యవసాయానికి మొదట ప్రభుత్వ రంగములో రు 2372 కోటు ప్రవేటురంగములో రు 700 కోట్లు మొత్తము రు 3072 కోట్లు కేటాయించారు. రూపాయి విలువ తగ్గింపు తర్వాత ఈ

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ బంద్ సన్నాహాలు

రాష్ట్రమంతటా సమర సమితి నాయకుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబరు 8

అక్టోబరు ఆఖరువారంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ బంద్ సన్నాహాలకుగాను రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వివిధ ప్రతిపక్షాలకు సంబంధించిన నాయకులు కలిసి ఈవిధంగా పర్యటిస్తారు.

పర్యటన కార్యక్రమంలో పాల్గొనేవారు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పీలం రాజశేఖరరెడ్డి, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి, ఉపనాయకులు శ్రీ వేదులపల్లి శ్రీకృష్ణ, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, అనంతపురంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఐ. సదాశివన్, సింగరేణి గనికార్మిక సంఘాధ్యక్షులు శ్రీ రాజబహదూర్‌గౌడ్, ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి శ్రీకోస్యభట్ల సత్యనారాయణ, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ జి. పుల్లారెడ్డిగార్లు

మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ తరపున ఆ - క్షీ శాసనసభ పక్షనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ పీలం రామచంద్రయ్య, శ్రీ వజ్రవేలు పెద్దోళ్లు పాల్గొంటున్నారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ తరపున రాష్ట్ర కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ టి. కె. ఆర్. శర్మ పర్యటన రెండవ దళంలో శ్రీ ఎన్. నరసింహారెడ్డి, శ్రీ పుసులంద రెడ్డి, శ్రీ సురబోళి పాల్గొంటారు.

కమ్యూనిస్టు యూనిటీ సెంటరు తరపున శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ డి. సీతారామయ్యగార్లు పాల్గొంటారు.

అక్టోబరు 9వ తేదీ విజయవాడ, శ్రీ యన్. రాజశేఖరరెడ్డి, శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ తుమ్మల చౌదరి

అక్టోబరు 12 ఏలూరు శ్రీ వేదులపల్లి శ్రీకృష్ణ, శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ ఉద్దరాజురామం.

అక్టోబరు 13 వ తేదీ రాజమండ్రి, శ్రీ వై. వి. కృష్ణారావు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ కడియాల గోపాలరావు, తుమ్మల చౌదరి, శ్రీ ఉద్దరాజురామం.

అక్టోబరు 14 న. గుంటూరు: శ్రీ రాజశేఖరరెడ్డి శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ తుమ్మల చౌదరి శ్రీ నాగిరెడ్డి.

అక్టోబరు 16 కర్నూలు, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ టి నాగిరెడ్డి.

అక్టోబరు 17 వ తేదీ, పొన్నూరు ఐ. సదాశివన్ శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ పీలం రామచంద్రయ్య.

అక్టోబరు18వతేదీ నెల్లూరు, శ్రీవేదులపల్లి శ్రీకృష్ణ, శ్రీ ఉద్దరాజురామం, శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ.

రెండవ దళం

అక్టోబరు 11 వ తేదీ కొత్తగూడెం, రాజబహదూర్ గౌడ్.

అక్టోబరు 21 వ తేదీన ఖమ్మం శ్రీ గౌడ్ శ్రీ నాగిరెడ్డి

అక్టోబరు 13 న పరంగల్, శ్రీ రాజబహదూర్ గౌడ్ శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు శ్రీ కె. ఎల్. నరసింహారావు

అక్టోబరు 14 న కరీంనగర్ శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ బోడేపూడి శ్రీ కె. యల్. నరసింహారావు, అక్టోబరు 15 న నిజామాబాద్.

అక్టోబరు 16 న సిద్దిపేట శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ బోడేపూడి శ్రీ కె. ఎల్. నరసింహారావు

అక్టోబరు 17 న మెదక్ శ్రీ బోడేపూడి శ్రీ కె. ఎల్. నరసింహారావు శ్రీ వై. వి. కృష్ణారావు.

అక్టోబరు 18 న భువనగిరి శ్రీ వై. వి. కృష్ణారావు, రాజబహదూర్‌గౌడ్ శ్రీ బోడేపూడి శ్రీ కె. ఎల్. నరసింహారావు.

అక్టోబరు 19న నల్గొండ శ్రీవై. వి. కృష్ణారావు. శ్రీ గౌడ్, శ్రీ బోడేపూడి, శ్రీ కె. ఎల్. అక్టోబరు 20 నాగర్ కర్నూల్ శ్రీ వై. వి. కృష్ణారావు శ్రీ కె. ఎల్. నరసింహారావు. శ్రీ బోడేపూడి అక్టోబరు 11 వ తేదీనుండి 21 వరకు జరిగే యీ కార్యక్రమంలో యన్. యస్. వి. తరపున రెండవదళంలో శ్రీ యుతులు ఎన్. నరసింహారెడ్డి, శ్రీ పుసులంద రెడ్డి, శ్రీ సురబోళి పాల్గొంటారు.

మూడవ దళం

అక్టోబరు 12 న కాకినాడ: శ్రీపుల్లారెడ్డి శ్రీ వజ్రవేలుపెద్దోళ్లు శ్రీ టి కె.ఆర్. శర్మ డి. సీతారామయ్య.

అక్టోబరు 13వ తేదీ, తిరుపతి శ్రీ పుల్లారెడ్డి టి. కె. ఆర్. శర్మ శ్రీ డి. సీతారామయ్య, శ్రీ వజ్రవేలుపెద్దోళ్లు.

అక్టోబరు 14 కడప శ్రీపుల్లారెడ్డి, శ్రీ టి. కె. ఆర్. శర్మ శ్రీ వజ్రవేలు పెద్దోళ్లు, శ్రీ డి. సీతారామయ్య.

అక్టోబరు 15 న ఆకోనీ శ్రీ పుల్లారెడ్డి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ శ్రీ టి. కె. ఆర్. శర్మ శ్రీ పీలం రామచంద్రయ్య శ్రీ డి. సీతారామయ్య.

అక్టోబరు 16 న గుంతకల్ శ్రీ పుల్లారెడ్డి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ శ్రీ టి. కె. ఆర్. శర్మ శ్రీ డి. సీతారామయ్య. శ్రీ పీలం రామచంద్రయ్య.

అక్టోబరు 18 న అనంతపురం శ్రీ పుల్లారెడ్డి, శ్రీ సదాశివన్ శ్రీ టి. కె. ఆర్. శర్మ శ్రీ సీతారామయ్య శ్రీ నాగిరెడ్డి.

రాష్ట్ర మంతటా ఉద్యోగుల, కార్మికుల ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

త్వం స్వాధీనపర్చుకోవాలి, వేతనాలను 22 శాతం పెంచి వగైరా వినాదాలతో, ఒక వైపున జోరున వర్షం పడుతున్నా కడపలో వందలాది ప్రభుత్వ ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు నిన్న ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన తర్వాత యన్. జి. వో. హోమవద్ద సభ జరిగింది.

సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ రాపులు సభకు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి, వెంకటసింహం, నాగముని, లక్ష్మయ్య, సుబ్బన్న, పద్మనాభన్, గురువిరెడ్డి, శాస్త్రి ప్రభృతులు సభలో ప్రసంగించారు.

చోడవరం

యన్. జి. వో.లు, 4 వ తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వర్క్‌చార్జిడ్ ఉద్యోగులు అక్టోబరు 1 నుంచి 7 వరకు నిరసన వారం జరిపి, 7 వ తేదీ సాయంత్రం నల్లబ్యాడ్జీలు ప్రదర్శన జరిపి ప్లేకార్డులతో బహిరంగసభ జరిపారు.

ప్రదర్శన ఆనంతరం కర్తూరివారి పేటలో శ్రీ జె. భరతేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. యస్.జి.టి. సంఘం కార్యదర్శి యన్. సాంబశివరావు పట్నాయక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. రామేశం ప్రముఖ న్యాయవాది కె. యస్. రాజు, ప్రాథమికోపాధ్యాయ సంఘం నాయకులు శ్రీ సింహాద్రప్పడు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

దేవరకొండలో

నల్గొండ జిల్లా దేవరకొండలో బంద్ సన్నాహాలు చురుగ్గా సాగుతున్నాయి.

అక్టోబరు 4 న దేవరకొండ తాలూకా హైస్కూల్. పి.డబ్ల్యు.డి. పనివారల సమావేశం దేవరకొండలో శ్రీ యన్. యానన్ అధ్యక్షతన జరిగింది. శాసనసభ్యులు శ్రీ పల్లా పర్వతరెడ్డి, శ్రీ ఎ. రంగయ్య, శ్రీ ఎ. అబ్దుల్ ఖాదర్‌లు సమావేశంలో ప్రసంగించారు.

రాష్ట్ర ఉద్యోగుల సంఘాల, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ రూపొందించిన కోర్కెల ప్రణాళికను సమావేశం ఆమోదించింది.

రాష్ట్ర కార్యాచరణ సమితి పిలుపు మేరకు సమావేశం. (హైస్కూల్) పి.డబ్ల్యు.డి. విద్యుత్ సైన్యం ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో ఏర్పడిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నల్గొండలోని జిల్లా రేస్ యూనియన్ కార్యాలయంలో నిన్న జరిగింది.

దేవరకొండలో

కార్మికసంఘాలు, ఉద్యోగుల సంఘాలు కలసి ఏర్పాటు చేసుకొన్న సమన్వయ కమిటీ అధ్యక్షుడు నేడికుడ్ల నిరసనదినం జరిగింది. సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు.

సభలో యన్. జి. వో. నాయకుడు శ్రీ సి. హెచ్. వెంకట్రావు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీకొరటాల సత్యనారాయణ శ్రీవెలుగోటి బలరామయ్య, శ్రీ మేకాల కోటేశ్వరరావు, శ్రీయుతులు ఎ. ఆంజనేయప్రసాద్, రామలింగయ్య శీలా రామయ్య నాగేంద్రరావు, గోకర్ణయ్య బి. శేషగిరిరావు, సి. హెచ్. రాజు, జి. కోటిరెడ్డి మొదలగు వక్తలు ప్రసంగించారు.

ప్రభుత్వం తమ కోర్కెలు అంగీకరించక పోతే అక్టోబరు అఖరువారంలో సార్వత్రిక నిరసననమ్మె చేయాలని సభ తీర్మానించింది.

తెనాలిలో వెయ్యి మందితో ప్రదర్శన

తెనాలి, అక్టోబర్ 8

తెనాలిలో నిన్నదాదాపు వెయ్యి మందితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ప్రదర్శన జరిగింది. కార్మిక సంఘాల సమన్వయ కమిటీ యాజమాన్యాన ఈ ప్రదర్శన ఏర్పాటుచేయబడింది. రైతు, వ్యవసాయ కార్మిక, యువజన సంఘాలవారు కూడా ఈ ప్రదర్శనలో కార్మిక సంఘాలతో పాటు వారి వారి బ్యానర్లతో ఊరేగింపులో పాల్గొన్నారు. పెదరాపూడు నుండి యువజన, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సభ్యులు వంద మంది ఊరేగింపుగా వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

సాయంకాలం 3½ గంటలకు బోయపాటి నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన ప్రధాన వీధులగుండా తిరిగి 5 గంటలకు రిపబ్లిక్ థియేటర్ అనేకసార్లు కార్యాలయానికి చేరింది. శ్రీ లోకం వెంకటేశ్వరరావు, శ్రీ ఈపర సాంబశివరావు, శ్రీ వేమూరి సుబ్బారావు, శ్రీ దొప్పలపూడి సాంబశివరావు, శ్రీ గొరిపర్తి జోసఫ్‌గార్లు అల్. డి. టి. నాయకి వివిధ కార్మిక, ప్రజాసంఘాల తరుపున కనీస కోర్కెలు మెమొరాండం సమర్పించారు. శ్రీ అల్. డి. టి నాయకుడు మెమొరాండం స్వీకరించి దీనిని శ్రీ కళ్లేపల్లి వారి ద్వారా ప్రభుత్వానికి అందజేస్తానని తెలియజేశారు. అనంతరం ప్రదర్శన తిరిగి బోయపాటికి వచ్చి ప్రదర్శన ముగిసింది. (ప్రజా.)

రాజమండ్రిలో

రాజమండ్రి అక్టోబరు 8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యాన నేడిక్కడ నిరసనదినం జరిగింది. సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు.

సభలో యన్. జి. వో. నాయకుడు శ్రీ సి. హెచ్. వెంకట్రావు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీకొరటాల సత్యనారాయణ శ్రీవెలుగోటి బలరామయ్య, శ్రీ మేకాల కోటేశ్వరరావు, శ్రీయుతులు ఎ. ఆంజనేయప్రసాద్, రామలింగయ్య శీలా రామయ్య నాగేంద

ఆహార కార్పొరేషన్ వారికీ, ప్రయివేటు వ్యాపారులకూ తేడా ఏముంది?

కిలో బియ్యం 97 పైసల కమ్మిస్తున్నందుకు శ్రీ ఈశ్వరరెడ్డి నిశిత ఖండన; చేనేత గ్రామాల్లో గంజి కేంద్రాలకు విజ్ఞప్తి

కడప, అక్టోబరు 7

కరువు కాటకాల నిలయమైన రాయలసీమకు చెందిన కడప జిల్లాలో కిలో బియ్యము 97 పైసల కమ్మిస్తున్న ఆహారకార్పొరేషన్‌వారికీ, ప్రయివేటు వ్యాపారులకూ తేడా ఇంకేమిటని పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి జిల్లా ఆహార సలహాసంఘ సమావేశంలో నిశితంగా విమర్శించారు. చేనేత గ్రామాల్లో గంజి కేంద్రాలు తక్షణమే అవసరమని కలెక్టరుకు విజ్ఞప్తిచేశారు.

కలెక్టర్ అధ్యక్షతక్రింద అక్టోబరు 4 న జిల్లా ఆహారసంఘ సమావేశం జరిగింది. జిల్లాపరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు ఈశ్వరరెడ్డి, శాసనసభ్యులు శ్రీ పుల్లయ్యగారి శేషయ్య, హోల్‌సేల్, రిటైల్ వర్తకుల ప్రతినిధులు హాజరయ్యారు.

జిల్లాలోని ఆహార, కిరోసిన్ పరిస్థితిపై వివరిస్తూ కలెక్టర్ యిలా చెప్పారు.

"అక్టోబరు మాసంలో బియ్యము రెండు వేల టన్నులు. గోధుమలు నాలుగు వందల టన్నులు. మైదా 1750 టన్నులు సరఫరా చేయబడును. డిసెంబరుమాసం ఆఖరునాటికి 750 టన్నుల బియ్యం మనకు గ్యారంటీ చేయబడినది. కాస వర్షస్థితిని అనుసరించి ఇంకా పెంచగలుగుతాము, ఎర్రజొన్నలను వారం వారం సంతలలో బహిరంగంగా మనిషి 1 కి 2 సేర్లు అమ్మే ఏర్పాట్లు చేశాము. జమ్మలమడుగు, ముద్దనూరు, పులివెందుల వగైరా ప్రదేశాల్లో ఈ కార్యక్రమం జయప్రదంగా జరుగుతున్నది. రాజంపేట, నిడ్జవటంతాలూకాల్లోజొన్నపైట చేతికిస్తున్నందున అద్దెట మైలోకు దొరుకుటలేదు. గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ అంగళ్ళకు అప్పుడప్పుడు తప్పని సరిగా ఒక్కొక్కరుకొన్ని నిర్ణీత సంఖ్య వరకు తగిలీ చేయాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు మొదలుకొని ఆహార ఇన్‌స్పెక్టరు వరకు తాఖీదులు పంపాము."

ఈ సందర్భంలో శ్రీ ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం బియ్యంకిలో 1897 పైసలుదొప్పరఅమ్మిస్తున్నదని, బహిరంగ మార్కెటులోవున్న ధరకు దీనికి పెద్ద తేడాలేదనీ, ఇంత ఎక్కువ ధరకు కొనడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆహారకార్పొరేషన్‌వారు తాము నిర్ణయించినరేటు కంటె చాలా ఎక్కువ ధర నిర్ణయిస్తున్నారని ప్రభుత్వమే ఇంత నిషేధ లాభాలను కక్కుర్తిపడితే మామూలు వ్యాపారస్థుల అక్రమాలను ఎలా అరికట్టగలదని అన్నారు. ప్రత్యేకంగా చేనేతవారి దుస్థితిని కలెక్టర్ దృష్టికితెస్తూ, వీరెక్కడికక్కడ నిప్పులుఅప్పులుగా నిలబడిపోవడం వల్లను, నూలు ధర పెరగడంవల్లను, మాస్టరువీవకు పడ్డాలకు పని ఇవ్వకుండా పోయారన్నారు, చేనేత పనివారు ధాన్యం కొనడానికి డబ్బులేక ఇతర పనికి అలవాటు లేక చాలా బాధలకు గురి అవుతున్నారని, కాస వారి సమస్యను ప్రత్యేక దృష్టితో లంచించి మోరగుడి, దొమ్మర నంద్యాల, చేపరాల, ఫాపర్‌డాపర్ మొదలైన చేనేత గ్రామాల్లో గంజి కేంద్రాలు నెలకొల్పాలని శ్రీఈశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై కలెక్టర్‌సమాధానమిస్తూ, ఆహార కార్పొరేషన్‌వారు నిర్ణయిస్తున్న ధరలపై తానేమీ మాట్లాడడానికి వీలులేదనీ వాటినే తాను అమలు పరచవలసి వుంటుందని అన్నారు. బట్టేలు లాంటి ప్రాంతంలో కంట్రోలు రేటుకు బహిరంగ మార్కెటు ధరకు తేడాలు తేడాయే లేనందున అప్పటికి తాము బియ్యం సప్లయిచేయడం కూడ మానుకున్నామని చెప్పారు. చేనేత పనివారి సమస్యను గూర్చి మాట్లాడుతూ, వారి దుస్థితిని తాను కూడ గుర్తిస్తున్నానని, కాని గంజికేంద్రాలను స్థాపించే విధానము ప్రభుత్వం అంగీకరించడంలేదన్నారు. అయినప్పటికీ పునరుక్తమూగా వచ్చే గోధుమలు వగైరాధాన్యం పూర్తిదీపవారిగావుండేటట్లు చేనేత వారి లెక్కలు తీసి స్థానికులున్నంత మేరకు వారికి ఉచితంగా సప్లయి చేస్తానని, ఇంకా సహాయం చేయడానికి ఏమైనావకాశాలున్నాయేమో పరిశీలిస్తాననిమాత్రం మాటఇచ్చారు.

తర్వాత కిరోసిన్ పరిస్థితిని గూర్చి మాట్లాడుతూ కలెక్టర్ వివరిస్తూ, జిల్లాకు నెల 1 కి. లెయ్యి కిలో లీటర్ల కిరోసిన్, 150 కిలోలీటర్ల డీసెల్ ఆయిల్ అయినా వేయబడిన అవసరము ముందర 488 కిలో లీటర్ల కిరోసిన్ 59 కిలో లీటర్ల డిసిల్ ఆయిల్ మాత్రమే సప్లయిచేయబడిందని, కోటా ఎక్కువ చేయమని రెవెన్యూశాఖవారు వ్రాశారని చెప్పారు.

ఆఖరున రైస్ మిల్లర్ల సంఘం పెట్టుకొన్న అర్జీమైన వారి ప్రతినిధి పోకలని ఆహార సంఘంలోకి కో ఆప్ట్ చేయవలసిందిగా నిర్ణయించబడినది. (వి. వి.)

విజయవాడ, అక్టోబరు 6

రానున్న ఫిబ్రవరిలో విజయవాడలో అఖిలభారత మధ్య ఆర్థాత్మిక మహాసభ జరుగుతుందని అఖిలభారత మధ్య మహాసంఘపు ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవరావ్ అశ్వారే యిచ్చిన ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు. ఈ మహాసభకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా శ్రీ హెచ్. టి. వాజపేయి కార్యదర్శిగా శ్రీ వి. రామకృష్ణారావు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఈ మహాసభకు దాదాపు 29 మంది ఆంధ్రులు సహా ఎన్నికైన ప్రతినిధులు వస్తారు. (వి. వి.)

అద్దె పెంచేందుకు విజయవాడ రిక్షా యజమానులు ఎత్తులు

ప్రతిఘటించాలని యూనియన్ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 6

విజయవాడ సైకిల్‌రిక్షా వర్కర్సు యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ బెల్లపు శ్రీరాములు యిలా వ్రాస్తున్నారు:

"విజయవాడలో కొంతమంది రిక్షా యజమానులు పూటకు రు. 1-25 అద్దె చెల్లించితేనే బండ్లు యిస్తామనీ, లేకపోతే యివ్వబోమనీ బెదిరించడం, కొన్నిచోట్ల బలవంతం చేయడం జరుగుతున్నట్లు కార్మికులు మాకు తెలియజేశారు.

ఈ వైఖరి 1959 జనవరిలో రిక్షా యజమానుల సంఘానికీ, విజయవాడ సైకిల్ రిక్షా వర్కర్స్ యూనియన్‌కూ మధ్య జరిగిన ఒకఒప్పందానికు విరుద్ధమే గాక, కార్మికులను కొత్త యిబ్బందులకు గురి చేయడమే.

ఈ అదనపు చెల్లింపును గురించి యూనియన్‌తో సంప్రదింపమని కార్మికులు కోరగా యజమానులు నిర్లక్ష్యం చేశారు, యూనియన్ కార్యవర్గ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న కార్యదర్శి, తాను ఆహార సమస్యపై నిరాహారదీక్షలో పాల్గొంటున్నందువల్ల హఠాత్తుగా దీక్ష విరమణానంతరం సంప్రదించకుండా పనికి కార్యవర్గ సభ్యులద్వారా యజమానులకు విజ్ఞప్తి చేశారు.

అయినా కొందరు యజమానులు ఆ విజ్ఞప్తిని ఖాతరు చేయకుండా బలవంతంగా ఎక్కువఅద్దె వసూలు చేయబూనారు. కార్మికులు ప్రతిఘటించిన ఫలితంగా కొందరు బండ్లు యివ్వకుండా దొడ్లలోవుంచుతున్నారు.

రిక్షా సామాన్లు ధరలు పెరిగాయనేసాకుతో, ఈఅక్రమ వర్తకం సమర్థించు కుంటున్నారు. 1959 జనవరిలోసామాన్లకు ఏధరలున్నాయో ఈనాడు కూడా ఇంచుమించు అవే ధరలున్నాయి, కాగా బండ్లకు యజమానులు వేసే సామానుల సంగతి ఎవరికి తెలియదు!

సామాన్లుకొనే నాన యిబ్బంది పడినా పట్టించుకోక నెలకు తరబడి చేసిన కూడా కొత్త సామాన్లు వేయక సెకండ్‌హాండ్ సామాన్లువేసి, పై పై మెరుగులతో బండ్లు యివ్వడం జరుగుతోంది. ఫలితంగా, కార్మికులు కష్టనష్టాలకు గురికావడమే కాక, ప్రయాణీకులలో గర్భిణీ స్త్రీలు, రోగులు ప్రమాదాలకు గురికావడం కూడా అరుదు కాదు.

ఇక కార్మికుల ఆదాయం పెరగకపోగా బియ్యం, పప్పు, నూనె వగైరాల ధరలు రెండు మూడు రెట్లు పెరిగి భుక్తి గడవడం దుర్లభంగా ఉంది. దీనికితోడు ప్రస్తుతం పెరిగిన సిటీబస్సుల పోటీవల్ల, త్రైనేజి గోడుల పరిశీలనా అనేక ప్రాంతాలలో బండ్లు నడవడం సాధ్యంకాక ఆదాయం పడిపోయింది.

అందుచేత పేదరంగా చూసిన, ప్రస్తుతం కొంతమంది యజమానులు తలపెట్టిన అద్దె పెంపుదందాయ పేహాత్రం సమర్థనీయం కాదు. అందున యజమానులకూ, యూనియన్‌కూ మధ్య ఒకఒప్పందిక అమలులో ఉండగా దానిని యజమానులు ధిక్కరించ వ్యవహరించడం కార్మికులను రెచ్చగొట్టి వాతావరణం కలుషితం కావడానికే దారి తీస్తుంది.

ఇలాగే 1963 లో యజమానులు లాకౌటు ప్రకటించి తర్వాత కార్మికుల ప్రతిఘటనవల్ల వెనుకడుగు వేసియున్నారు.

అందుచేత యజమానులు అక్రమంగా పాక్షిక వర్గాలకు దిగవద్దనీ, తొందరపడితే పచ్చే ఫలితాలకు యజమానులే బాధ్యత వహించాల్సి వుంటుందని హెచ్చరిస్తున్నాం.

యజమానులు తలపెట్టిన ఈ దాడిని కార్మికులందరూ ఐక్యంగా ఎదుర్కోవాలి. ఐక్య శక్తిని ప్రదర్శించి ఈ అదనపు భారాన్ని ప్రతిఘటించి హక్కులు నిలబెట్టుకోవాలి.

పూటకు రు. 1-25 అద్దె చెల్లించకుండా గట్టిగా నిలబడి విజయం సాధించుకోవాలి.

రిక్షా కార్మికులలోనున్న రెండవ సంఘం వారు కూడా కార్మికుల ఐక్య పోరాటాన్ని, కోరికలలోని న్యాయాన్ని గుర్తించి బలపరచి సహకరించి కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు ముందుకు విజ్ఞప్తి చేస్తున్నాము."

గుంటూరులో జరిగే రాష్ట్ర వైద్యోద్యోగ మహాసభసన్నాహం

విశాఖపట్నం, అక్టోబరు 6

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి యిలా వ్రాస్తున్నారు:

"1966 మేనెలలో బొంబాయిలో జరిగిన ఆల్ ఇండియా మెడికల్, అండ్ హెల్త్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యవర్గం, ఫెడరేషన్ రెండవ మహాసభను 1968 అక్టోబరు 22-23 తేదీలలో గుంటూరులో జరపాలని నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని అనుసరించి గుంటూరు పట్టణశాఖ పురప్రముఖులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేసి గత నాలుగు నెలలనుండి మహాసభకు సన్నాహాలు చేస్తున్నది. మన ప్రదేశ్‌సంఘ 4వ మహాసభను మరల ఆ మహాసభకు జోడించి అక్టోబరు 20-21 వ తేదీలలోనే జరపాలని గత ఆగస్టులో తణుకులో సమావేశమైన ప్రదేశ్ సంఘ కార్యవర్గం నిర్ణయించింది. కాబట్టి రెండు మహాసభల ఏర్పాట్లకు ఉపకుగా సన్నాహాలు జరుగుకొన్నవి.

ప్రదేశ్ సంఘ మూడవ మహాసభ ఏలూరులోను, ఆల్ యిండియా ఫెడరేషన్ 1వ మహాసభ కలకత్తాలోను 1961 నవంబరులో జరిగాయి. ఈ 5 సంవత్సరాల కాలములోను మనం అనేక విజయాలను సాధించుకొన్నాం. దేశంలోను, రాష్ట్రంలోను అనేక పరిణామాలు జరిగాయి.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రత్యక్ష వర్గపోరు తగ్గి సన్నాహాలు కావించబడుతున్న తరుణములో మన మహాసభలు జరుగబోతున్నాయి కనుక శాఖా సంఘాల కార్యకర్తలు మహాసభల ప్రాముఖ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జయప్రదంచేయుటకు కృషిచేయాలని, ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయేటట్లుగా చర్యతీసుకొని తగు సన్నాహాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రదేశ్ మహాసభకు ప్రతి శాఖ 100 కి 10 మంది చొప్పున ప్రతినిధులను ఎన్నుకొని పంపాలి, బ్రాంచిల సమావేశాలు వెనువెంటనే జరిపి ఎన్నికైన ప్రతినిధుల జాబితాలను ఈ క్రింది ఆహ్వానసంఘ ఆఫీసుకు అక్టోబరు 10 వ తేదీలోగా పంపాలి.

మహాసభలు దగ్గర పడుతున్నాయి, కాబట్టి అక్టోబరు నెల జీతాల బట్వాడా నుండి విరాళాలు వసూలుచేసి ప్రతినిధులను పంపుటకు కార్యకర్తలు చొరవతోకృషి చేయాలి.

బంద్ ఉద్యమానికి తోడ్పాటు

కాకినాడ ప్రెస్ కార్మికసంఘ తీర్మానం

కాకినాడ, అక్టోబరు 4

కాకినాడ ప్రెస్ కార్మికసంఘం అక్టోబరు 2 న ఇక్కడ సమావేశమై స్థానిక వైద్యోద్యోగులు కోర్కెలపట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ బంద్ కార్యక్రమంలో భాగంగా ఒక రోజు నిరసన సమ్మె చేయాలని నిశ్చయించారు:

స్థానిక ప్రెస్సు యజమానులకు, కార్మికులకు ఏర్పడినవివాదంపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఆలస్యాన్ని తీవ్రంగా గర్హించారు.

పింగాణీ కార్మికుల బకాయిల చెల్లింపు

నెల్లూరు, అక్టోబరు 5

నెల్లూరు ఇండస్ట్రియల్ సిరామిక్స్ ప్రయివేటు లిమిటెడ్‌వారు పింగాణీ కార్మికులకు యివ్వవలసిన పాతబకాయి జీతము రు. 2500 లను నెల్లూరు లేబరు ఆఫీసరు శ్రీ పి. రామచంద్రారెడ్డి యీ రోజు సిరమిక్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ పి రామకోటయ్య సమక్షంలో 90 మంది వర్కర్సుకు పంచియిచ్చారు. ఈ విధంగా యిప్పటికి మేనేజ్‌మెంటు రు 10200 లను చెల్లించినది. ఇంకా రు 20 వేలకుపైగా చెల్లింపవలసి వున్నది. (వి. వి.)

"మనిలా సమావేశం యుద్ధసన్నాహక సమావేశమే"

వియత్నాంఉపప్రధానిప్రకటన

హాంకాంగ్, అక్టోబరు 8

వియత్నాంపై జరుగనున్న మనిలా సమావేశం యుద్ధ సన్నాహక సమావేశమేనని, ఉత్తర వియత్నాంలోకి కూడా ఘాతకుల యుద్ధాన్ని విస్తరింప చేయడానికి అమెరికా పథకం వేస్తూందనీ, ఉత్తర వియత్నాం ఉపప్రధాని సుయెన్‌థైట్రిట్ ప్రకటించాడు.

"అమెరికా ప్రారంభించిన కొత్తమోసపు శాంతి నాటకం"తో సమన్వయంగానే వియత్నాంలో యుద్ధాన్ని తీవ్రతరం చెయ్యడానికి మనిలా సమావేశ దేశాలు పథకాలు జరుపబడుతున్నాయని ఆయన ప్రకటించినట్లు ఉత్తర వియత్నాంవార్తాసంస్థ తెలియజేసింది. మాస్కో జర్మనీ యిచ్చిన స్వాగత సంస్కరణంగా థైట్రిట్ కింది విధంగా చెప్పాడు:

"యుద్ధాన్ని మరింతగా విస్తృతం చెయ్యడానికి, మరింత పాశవికంగా బాంబుదాడులను అధికం చెయ్యడానికి, ఉత్తర వియత్నాంకి ఘాతుల యుద్ధాన్ని విస్తృత పరచడానికి అమెరికా సామ్రాజ్యవాదులు పథకాలు తయారుచేస్తున్నారు."

విజయవాడలో విద్యార్థుల పూరేగింపు

విజయవాడ, అక్టోబరు 8

పట్టణ పార్టీస్టుల కమ్యూనిస్టుపార్టీవారి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జాలయ్య నాయకత్వాన 70 మంది విద్యార్థులు, దరలు తగ్గించాలి మొదలగు నినాదాలిస్తూపురవీధుల్లోనేడుపూరేగింపుచేశారు

గుంటూరుజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల తీర్మానం

తెనాలి, అక్టోబరు 6

గుంటూరుజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సమావేశం మొన్న సాయంత్రం శ్రీ శంకరరావు సత్రంలో శ్రీ మలుగురుమూర్తి స్వామి అధ్యక్షతను జరిగింది. రానున్నఎన్నికలలో పోటీచేయుటకు చెల్లింపవలసియున్న డిపాజిట్టు ధరక వర్గానికి తప్ప ఇతరులకు సాధ్యపడదనీ, గాన ఈ సమస్యను స్వాతంత్ర్య సమర యోధులకు పూర్తిగా రద్దు చేయడంగాని, లేక కనీసం రు. 100 లకు తగ్గించుటగాని చేయవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. 3 మాసములకు తగ్గని శిక్ష అనుభవించిన రాజకీయ బాధితులకు నెలకు రు. 50-00 ఇచ్చుటకు నిశ్చయించిన పద్ధతిని ప్రభుత్వము అభినందిస్తూ తీర్మానించారు. (వి. వి)

కరువు పరిస్థితుల దృష్ట్యా

నల్లగొండ తాలూకా పనాస, ఆబీపంటలపై శిస్తు మాఫీకి విజ్ఞప్తి

నల్లగొండ, అక్టోబరు 7

నల్లగొండ తాలూకాలో గత సంవత్సరపు వర్షాభావం వల్ల వరిస్థితులిప్పటి వరకూ మార్పు లేకుండా పున్నందున ఈ సంవత్సరం పనస పంట మేరలేక పేలకొంది చనిపోయినవి. దాదాపు కొన్ని లక్షల రూపాయల పెట్టుబడి చేసే పక్షగ్రాసం ఇతర జిల్లాలకుండే దిగుమతి చేయలేకపడింది. ఈ విధముగా రైతు ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతినిపోయింది. ఈ సంవత్సరం కూడ సకాలంలో వర్షాలు పడక పనస ఇతర పైపైన ఆలస్యముగా వేయుటవలన ఏ మాత్రం పంట రావడం లేదు. అప్పటినుండి నేటివరకు చెరువు, కుంటలలో నీరు చేరలేదు. బావులలో కూడ నీరు సరిగా లేదు. చెరువు, కుంటలు, బావులలో నీరు లేనందున వరిపైరు మొత్తం సేద్యములో 25% కూడ పైపైన వేయలేదు, వేసిన పనస పైరులలో వర్షాభావముపల్ల పెసర ఎండిపోయింది. జొన్న, పప్పు పైరులు చాలీచాలని వర్షంవల్ల 20% పంట సహితం చేతికివచ్చే నమ్మకంలేదు. రబ్బీపైరులు ఇంతవరకు వేయనేలేదు. ఈవిధంగా పంటల పరిస్థితి వున్నందున రైతాంగం చాలా దిగులుచెందుచున్నది. ఇప్పుడే గ్రామాలలో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడినది. ప్రభుత్వం కొన్ని గ్రామాల్లో విత్తన అమ్మకం షాపులు ఏర్పాటు చేసింది. అందులో అవసరమైన మేరకు ధాన్యం వుండదు. ఈ షాపులలో దొడ్డు బియ్యం కిలో 0-80 పైసలు, ఎర్రజొన్నలు 0-64 పైసలు, గోధుమలు 0-92 పైసలుఅమ్ముచున్నారు. ఇంతకంటే కూడ పైరుంగా వుండేపరిస్థితి తెలియజేసిన పక్షాన ప్రభుత్వం ఆహార కార్పొరేషన్ వారు ప్రతిరోజు ధర పెంచుచున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కొద్దిబియ్యం 65 పైసలు కాగా కార్పొరేషన్‌వారు కిలోకు 15 పైసలు పెంచి అమ్ముచున్నారు. తాము నిర్ణయించిన ధరను ప్రభుత్వమే కట్టుబడి వుంటుకుంటే ప్రయివేటు వ్యాపారుల సంగతి చెప్పనవసరంలేదుగదా కొన్నిసంస్థలవారు ప్రభుత్వపు వ్యాపారస్థులే కార్పొరేషన్ ధరకన్నా తక్కువ ధరకు బియ్యము అమ్ముచున్నారు. గ్రామాలలో వ్యవసాయ కూలీ కార్మికులకు పనులు లేకుండా పోయినవి. చేతిలో డబ్బు లేక అధిక ధరల ఆహార దాన్యాలు కొనలేక వ్యవసాయదారి కార్మికులు ఇప్పటికే అప్పులలో కాలం వెళ్ళబుచ్చుకున్నారు. రానున్న కాలం చాలా గడ్డు రోజులని ప్రజానీకం భీతిల్లుచున్నారు.

పంటలు లేని కారణముచే రైతులకు పరపతిలేక తమ అవసరాలు తీర్చుకోవడంలో చాల యిబ్బందులపడుచున్నారు. కావున ప్రభుత్వం నల్లగొండ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణమే క్రింది పర్యాలు తీసుకోవాలని కోరుచున్నాము.

1. పనస ఆబీపంటలు మాఫీచేయాలి,
2. తక్కావి అప్పులు, సహకారసంఘాల అప్పుల వసూళ్ళకు బాయిదా వేయాలి.
3. కరువుసహాయగురించి తాలూకాకు కనీసం 8 లక్షల రూపాయలు మంజూరుచేసి డిపాజిట్టుమెంటుద్వారానే పంపిణీచేసి ఇరిగేషన్ పనులు కాపాడ్తే పూడికలు తీయుట, క్రొత్తదాపులు త్రవ్వించుట,
4, రైతులకు వీరలకు అప్పులివ్వాలి.
5. గంజి కేంద్రాలేర్పాటు చేసి పేదలకు సమాధ్యక్షులకు జీవనవృత్తి కోల్పోయిన వారికి సహాయం చేయాలి,
6, బియ్యం కిలో 50 పైసలుగా అమ్మాలి.

శ్రీ ఆత్మూరు అమ్మిరాజు మృతి

నిడదవోలు, అక్టోబరు 7

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా ద్రాక్షారామకూడెంలో 26-9-66 తేదీన శ్రీ ఆత్మూరి అమ్మిరాజు (61సం) నరాలకు సంబంధించిన వ్యాధితో మరణించారు. వారు 1941 లో వ్యక్తి సత్యాగ్రహంచేసి జైలుకు వెళ్ళారు. అంతేకాక అనేక ప్రజా ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించారు. వారు కమ్యూనిస్టుపార్టీకి మిత్రులు. వారు 1962 ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ విజయానికి గట్టి కృషి చేసారు. వారికి సమాజము, కుటుంబానికి, భార్య పుత్రులు. వారి కుమారుడు శ్రీ ఆత్మూరి రాయుడు కూడ సంఘం, ఇన్సూరెన్సులో ప్రముఖపాత్ర వహించి పని చేస్తున్నారు. వారి పటములకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ సంతాపం ప్రకటించింది. (వి. వి.)

అవకతవక నిర్వహణవల్ల

నష్టంవస్తున్నట్లు చెప్పబడే ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని ప్రభుత్వం స్వాధీన పర్చుకోవాలి

దేశ ప్రయోజనాల దృష్ట్యా ఇది అవసరమని కార్మికుల డిమాండ్

బందరు, అక్టోబరు 7

శాస్త్రీయ పరికరాలను తయారుచేసే, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించగలిగే ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని, దాని కార్మికులు కోరుతున్నారు. ప్రస్తుత యాజమాన్యం అవలంబిస్తున్న అవకతవక పద్ధతుల మూలంగా నష్టంవస్తున్నదనీ, యదార్థాని కిది నష్టమొచ్చే పరిశ్రమ కాదనీ, ఏదోవిధంకా ఈ పరిశ్రమను మూసివేయజూస్తున్న యాజమాన్యం ఎత్తుగడను ప్రభుత్వం అలాభగ్నంచేయాలనివారుకోరుతున్నారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీయజమానులు కంపెనీ కార్మికులలోనూ, రిక్రియేషన్ యూనియన్-ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్-లోనూ చీలికలు తీసుకొని వచ్చుటకు చేసిన ప్రయత్నము లన్నీ విఫలమయ్యాయి. క్రొత్తగా కంపెనీ ఆవరణలో స్టాఫ్ అసోసియేషను పేరిట కంపెనీ సూపర్‌వైజరుల చేత ఒక యూనియన్‌ను ఏర్పాటు చేయించారు. ఆయూనియన్ సభ్యులకు కొన్ని సదుపాయాలను వాగ్దానములనుచేసి దాని సభ్యులయిన సూపర్‌వైజరులచేత క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా కార్మికులపై అక్రమ నేరారోపణలను చేస్తున్నారు. షోకాజు నోటీసులను యిచ్చుచూ బెదరింపులు సాగించుచున్నారు. అంతేగాక కొందరు సూపర్‌వైజర్లను అడ్డుపెట్టుకొని కార్మికులు పని తగ్గించుచున్నారనీ, అవిధేయతగా ప్రవర్తిస్తున్నారనీ, మెమోలు యిచ్చుచున్నారు.

కంపెనీకి ప్రతి సంవత్సరము మంచి లాభములు వస్తుచున్నప్పటికీ, యాజమాన్యము మాత్రం వున్నదాని తప్పుకు పరిపాలనా విధానముల వలన, కంపెనీకి వస్తుచున్న లాభాలను యితర విధములుగా దుర్వినియోగము చేయుచుండుటవలన, కంపెనీ పురోభివృద్ధి కుంటు పడుతున్నది. అంతే గాక సక్రమముగా నడపబడుట కూడా అంతరాయ మేర్పడుచున్నది. పై అధికార్ల జీతములు విపరీతంగా పెంచివేసినారు, సూపర్‌వైజర్ల సంఖ్యనుకూడా చాలా పెంచినారు, ఉత్పత్తికి సంబంధించిన కార్మికులసంఖ్య పెరుగునప్పటి నుండి ఉత్పత్తి కంటే ఆఫీసు సిబ్బంది, సూపర్‌వైజర్ల సంఖ్య పెరుగుదల నిష్పత్తి దాగా హెచ్చిపోయినది. కంపెనీకి వచ్చిన లాభములను యితర విధములుగా ఖర్చు చేయుచుండుట వలన ఉత్పత్తికి కావలసిన ముడిసరుకులను సైతం బ్యాంకులకు తాకట్టు పెట్టవలసిన పరిస్థితి ఏర్పడినది. అంతేగాక సగము తయారైన సరుకులను కూడా తాకట్టుకోవుంచుట జరుగుచున్నది. మరియు కార్మికుల తాలూకు ప్రావిడెంటు పండును, ఇ. ఎస్. ఐ. సొమ్మును, ఇన్సూరెన్సు ప్రీమియములను యజమానులు వాడుకొనుట జరుగుచున్నది.

కార్మికులకు, ఫ్యాక్టరీ చట్టము క్రింద ప్రాథమిక సదుపాయములు లేనందున ప్రాసిక్యూషను పెట్టబడినది.

ఇట్టి దుస్థితికి పరిశ్రమను తీసుకొనివచ్చిన తమ పరిపాలనా లోపములను కప్పిపుచ్చుకొనుటకు యజమానులు పారిశ్రామిక అశాంతిని రెచ్చగొట్టి యేదో ఒక విధముగా కంపెనీని మూసివేసే ఈ దాయతను కార్మికులపైకి త్రోయవలెననే తలంపులోనున్నారు. కాబట్టి ప్రభుత్వము వెంటనే కట్టలతెరచి పేరెన్నికగనిన శాస్త్రీయ పరికరములు తయారు చేయు యీ పరిశ్రమ యిట్టి పరిస్థితికి దారి తీయకుండే భాధ్యత స్వాధీనము చేసుకొని దేశీయ ప్రయోజనములను కాపాడుట చాలా అవసరం. ప్రభుత్వ పరిపాలన క్రింద యీ పరిశ్రమ యెంతమా అభివృద్ధి చెంది విదేశీ మారకమునుకూడా సంపాదించగల శక్తిగలదిగా. (వి. వి.)

కలకత్తా ఆంధ్రుల వేడ్కలు

కలకత్తా, అక్టోబరు 7

నేటి కలకత్తా ఆంధ్రసమితి ఆధ్వర్యాన నవ్వెంబరు నెల 18 నుండి 21 వ తేదీవరకు గణపతి ఉత్సవాలు జరిగాయి వేలాది ఆంధ్రులు, ఆంధ్రేతరులు నలుగురోజుల పాటు జరిగిన కార్యక్రమాలకు హాజరైనారు.

మొదటిరోజు సాయంత్రం రవీంద్ర భారతి ప్రొఫెసర్ శ్రీ ఎస్. వంశీ నాథన్ శిష్యురాండ్రు సమారి సమ్మిని కుమారి విద్యుల భరత నాట్య ప్రదర్శనం ఆంధ్రేతరుల నెంతగానో ఆకర్షించింది. రెండవ రోజున బుంకార్ ఆర్కెస్ట్రావారిచే వాద్యం సంగీతం, సంస్కృతి సమాజ్ వారిచే "దజంత్రీలు" ఏకాంక నాటిక నాటిక ప్రదర్శనం, చలన చిత్ర ప్రదర్శనం యేర్పాటు చేయబడ్డాయి. మూడవరోజున షామ్ నగర్ శ్రీ సర్వజన సహోదరులు సమాజం వారిచే శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిచే రచింపబడిన "వీరబొబ్బిలి" నాటకం సమర్థంగా ప్రదర్శింపబడింది. నిజాల కలకత్తా ఆంధ్రసమితి కార్యదర్శి శ్రీ వి. ఉపేంద్ర దంప్రవారి వందన సమర్పణతో పుష్పాలు సమాప్తమైనాయి.

పనిలో తిరిగి నియమించబడిన హోటల్ వర్కర్

చిలకలూరిపేట, అక్టోబరు 6

గుంటూరుజిల్లా సర్వాపురపేట తాలూకా చిలకలూరిపేట హోటల్ విజయాలో ఉద్యోగిగా పనిచేస్తూ, యూనియన్ ఉపాధ్యక్షులు ఆయిన శ్రీ కె. కనకయ్యను అకారణంగా యజమాని తొలగించాడు. రాజీ ఒకటవ వారణంగా సమాధాన దీక్షను నిర్వహించుచుండెను. పనిలోకి పర్చిన కార్యక్షేత్రం ప్రజల వ్యతిరేకతను గమనించి యజమాని రాజీకివచ్చి జిల్లా లేబరుఆఫీసరు, పెద్దమనుషుల యెదుట కనుకయ్యను రాజీ చేసుకొన్నాడు. ఆ సందర్భంగా నవ్వెంబరు 21 న హోటల్ కార్మికులు పెద్ద ఊరేగింపుతీశారు.

చీరాలలో బ్రేడ్ యూనియన్ కౌన్సిల్

చీరాల, అక్టోబరు 7

గుంటూరుజిల్లా, చీరాల పట్టణ బ్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రథమ మహాసభ అక్టోబరు 2 న చీరాల టౌన్ ఎయిర్ థియేటరులో జరిగింది 9 యూనియనుల నుండి 130 మందికిపైగా ప్రతినిధులుహాజరయ్యారు. సౌహార్ద ప్రతినిధులుగా చేనేత పారిశ్రామిక, ఉపాధ్యాయ, ప్రతినిధులు పాల్గొన్నారు. చీరాల కోఆపరేటివ్ నూలుమిల్లు వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

భారతీయ మజ్దూర్ సంఘ ప్రాంతీయ కార్యదర్శి శ్రీ బాయిన అప్పారావు మహాసభను ప్రారంభిస్తూ, వివిధ బ్రేడ్ యూనియన్ కేంద్ర సంస్థలకు అనుబంధంగా ఉన్న యూనియన్‌లమాదిరి చీరాల పట్టణంలో ఒకే సమాఖ్యగా ఏర్పడటం ఆహ్వానించదగిన విషయమనీ, ఈ మహాసభ ఆంధ్రదేశములో

శ్రీ విశాలాంధ్ర
సోమవారం 10-10-66

రేడియో

మంగళవారం అక్టోబరు 11
శక 1888 ★ ఆశ్వయుజ 19

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు రేటులు 7-00 తె. వా; 7-15 వయొలిన్; 7-45 సంగీత శిక్షణ (జానియర్లకు); 8-00 అం.వా: 8-15 హిం. వా; 8-30 వోలేటి వెంకటేశ్వర్లు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 హైస్కూళ్ళకు; 12-05 నిలయవిద్వాంసుడు; 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి; 1-30 అం. వా: 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం, తరంగాలు, పురాణ కాలక్షేపం: 6-00 అం: వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రా. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంట సీమలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 హైదా. వలె; 7-45 చిత్రతరంగిణి; 8-00 ఉభయ కుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-15 భారత సంస్కృతి పీఠము: కాశ్మీరుప్రసంగం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 ప్రాదేశిక సుగం సంగీత్; 9-00 అం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హరికథ; 10-30 అం. వా; 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-45 సుగం సంగీత్; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 వి. రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: ఉన్నత పాఠశాలలకు; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు; 1-00 వి. రిలే; 1-30 అం. వా; 1-40 చిత్రపథి; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 సుబ్బన్న సంగీత్; 2-30 హైస్కూళ్ళకు; 2-50 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 వి. రిలే; 6-00 అం. వా; 6-05 ప్రాం.వా. ఉర్దూ; (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 గ్రామస్తుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 రేడియో వార్తావాహిని; 7-45 మన సరిహద్దుప్రాంతాల చరిత్ర: సీపా ప్రసంగం; 7-55 వీరామ సంగీతం; 8-00 మీకు కోరిన పాటలు; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 వాద్య సంగీతం; 9-00 అం. వా; 9-15 వార్తలు, 9-20 విరామ సంగీతం; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 అం. వా. 10-35 జాతీయ గీతం - జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40 వరకు శనివారములు, మాత్రము
(సా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు)

విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

62.00 మీ (4900. కిలోసై)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.

[హైదరాబాద్ మాత్రమే]

11-45 హై. ఎ. వలె: 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె: 2-10 గానసుధ: 2-20 హై. ఎ. వలె: 2-50 ప్రసార సమాప్తి

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె: 7-00 తె.వా: 7-15 హై. ఎ. వలె: 9-15 వార్తలు: 9-20 విరామసంగీతం: 9-30 హై. ఎ. వలె: 10-40 వాతావరణ సూచన-జన గణ మన-ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళగానం; 7-00 తె. వా: (193.5 మీటర్లపై గూడా) 7-15 మెట్రికై: 7-30 సంగీతామృతం: 8-00 అం.వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ తెయిదిగళ్; 1-00 పాశ్చాత్యసంగీతం: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

(5-30 నుండి 6-40 వరకు 60.98 మీ. పైగూడా)

సాయంత్రం: 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-10 వీణ; 7-00 తె. వా: (193.5 మీటర్లపై గూడా) 7-15 వీడియో మారకము నిలయ సర్వేశ మార్గము - ప్రసంగం; 7-25 లోతైన పరిచయము: 7-31 గీతమాలిక; 8-00 ఇ. కి. శ్రీనివాసన్; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 వాద్య సంగీతం; 9-00 అం. వా; 9-15 వార్తలు, 9-20 విరామ సంగీతం; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 అం. వా. 10-35 జాతీయ గీతం - జన గణ మన - సమాప్తి.

నాగార్జున సాగర్ హైలెవల్ కెనాల్ కొరకు ఆందోళన

నల్లగొండ జిల్లా ప్రజలకు కమ్యూనిస్టు సమితి కార్యవర్గ విజ్ఞప్తి

నల్లగొండ, అక్టోబరు 7

నాగార్జునసాగర్ ప్రాజెక్టు హైలెవెల్ కాల్వ నిర్మాణం త్వరలో ప్రారంభించుటకు జిల్లా ప్రజానీకం ఐక్య ఆందోళనకు సిద్ధం కావాలని కోరుతూ నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానించింది.

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశము సెప్టెంబరు 25, 26 తేదీలలో శ్రీ డి. సత్తిరెడ్డి అధ్యక్షతన రితీగింది. క్రింది తీర్మానములు నామోదించింది.

"నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణల గురించిన ఆందోళనలో ఖోస్లా కమిటీ రిపోర్టు ఆధారంగా హైలెవెల్ కెనాల్ లిఫ్ట్ యిరిగేషన్ పద్ధతి ద్వారా నల్లగొండజిల్లాకు నీటి సప్లయి చేయబడునని ఆనాటి ఆందోళనోద్యమ సందర్భములో వాగ్దానం చేయబడింది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం నల్లగొండజిల్లాను ముంపుకు ప్రాంతానికి ఉపయోగించి వీడ్చేవాని కన్నులు తుడిచినట్లు హుజూర్‌నగర్, మిర్యాలగూడెం కొంతభాగానికి మాత్రము నీళ్ళియిస్తూపంటున్నారు. ప్రభుత్వ మనుసరిస్తున్న యీ పక్షపాత వైఖరివల్ల నల్లగొండజిల్లా ప్రజలు కరువు రాక్షసికి బలికావలసినదే. ఎలాంటి శాశ్వత నీటివనరులులేని నల్లగొండజిల్లా ఎల్లప్పుడూ ప్రకృతిమీద భారంవేసి ప్రభుత్వ దళ్ళుబ్బు వంచినదేనా?

మూసీ ప్రాజెక్టు పున్న కొద్ది ప్రాంతానికే ఉపయోగపడుచున్నది. అదికూడా శాశ్వత నీటివనరు కలిన ప్రాజెక్టు కాదు, ఈ సంవత్సరము యింతవరకు వర్షంలేక నీరు రాక ఆయకట్టు భూమి పడావులపడి రైతాంగం అల్లోలక్ష్యాలా అంటూ అల్లాడుతున్నారు.

కావున ప్రభుత్వం పక్షపాత వైఖరిని విడనాడి గతంలో ప్రజల కిచ్చిన వాగ్దానం ప్రకారం ఖోస్లా కమిటి రిపోర్టు ఆధారంగా హైలెవెల్ కెనాల్ నిర్మించుట ద్వారా లిఫ్ట్ యిరిగేషన్ పద్ధతి ద్వారా సూర్యాపేట, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ తాలూకా సగభాగం, దేవరకొండ తాలూకా కొంత భాగము, రామన్నపేట తాలూకా కొంత భాగము తరిసేవ్యవస్థయిస్తూ, రైతాంగము కరువు కాటకాల నుండి విముక్తి పొందుతారు. పై స్కీము ను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి. ఈ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించి పనిప్రారంభించే వరకు జిల్లా ప్రజానీకం నిశ్శబ్దంగా ఉండరాదు. జిల్లాలోని అన్నిరాజకీయ పార్టీలు సంఘటితపడి వాటి సాధనకు జిల్లా ప్రజానీకాన్ని కదలించి ఆందోళనను కొనసాగించుటలో ముందుకు రావాలని సమితి ఆహ్వానిస్తున్నది."

"ఆంధ్రప్రదేశ్‌లో అన్నిరంగాలలో వెనుకబడిన జిల్లా నల్లగొండ. ఈ జిల్లాలో ఏ ఒక్క పరిశ్రమ లేక అనేకమంది నిరుద్యోగ బాధకు గురియవుచున్నారు. విద్యారంగములో జిల్లా అంతటికి ఒకేఒక కాలేజియు ఉండుటవలన అందరికి స్థానం దొరకక విద్యార్థులు యితర జిల్లాలకు వెళ్ళవలసిన దుర్గతి పట్టుచున్నది. ఆర్థికంగా అనేక యిబ్బందులకు లోనవుచున్నారు. జిల్లాకొక పాలిటెక్నిక్ కళాశాల నిర్మిస్తామన్న ప్రభుత్వం దానిరాష్ట్రీయంతరా అమలు జరుపుకు నల్లగొండజిల్లాను మాత్రం చేయక పోవడంకారణంగా టెక్నికల్‌విద్య నభ్యసించాలనుకున్న విద్యార్థులు దూరప్రాంతాలకువెళ్ళి అనేకక్లేశములకు లోనవుకూ చదువవలసి వస్తున్నది. సీట్లు లభించకపోవడం, దొరికినా, ఆర్థిక యిబ్బందులకు గురిలవుకూ, పేద, మధ్య వర్గాల విద్యార్థులు చదువులు మానుకొన్న ఘటనలు అనేకం.

కావున ప్రభుత్వం పక్షపాత వైఖరిని విడనాడి జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించి తమ వాగ్దానాన్ని నిలబెట్టుకో వలసినదిగా కోరుచున్నాము. జిల్లాలోని సూర్యాపేట, భువనగిరి, హుజూర్‌నగర్ తాలూకాల ప్రజలు కాలేజీ నిర్మాణంకొరకు నిధులపు టున్నారు. పై కేంద్రాలలో కాలేజి నిర్మాణం కొరకు ప్రభుత్వం సిద్ధంకావాలని కోరుచున్నాము."

"నాగార్జున యింజనీరింగ్ కళాశాలకు భవనాలులేవనే సాకుతో అదిహైదరాబాద్‌లో కళాశాల నడుపబడుచున్నది, దానివల్ల నల్లగొండజిల్లా విద్యార్థులకు విలాంటిలాభం చేకూరటంలేదు. కళాశాలకు భవనాలు విజయపురిలో ప్రభుత్వం కావాలనుకుంటే బొరుకుతవి. ప్రభుత్వం నల్లగొండజిల్లాపట్ల నిర్లక్ష్యం విడనాడి ఇంజనీరింగ్ కళాశాలను నాగార్జున సాగర్ (ఉత్తర విజయపురిలో) నడిపించాలని కోరుచున్నాము."

పై కోర్కెల సాధనలో విద్యార్థులు, యువజనులు అన్ని రాజకీయ పక్షాలు జిల్లాలోని ప్రముఖులు అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో ఆందోళన సాగించాలని జిల్లా కమ్యూనిస్టుసమితి పిలుపిస్తుంది.

కరీంనగర్, అక్టోబరు 6

కరీంనగర్‌జిల్లా వెంకట్ల కమ్యూనిస్టు పార్టీ జనరల్‌బాడీ సమావేశం శ్రీ సుబ్బారెడ్డి కాసయ్య అధ్యక్షతను 1 వ తేదీన సదావేశమైనది, సమావేశమునకు శ్రీ రంగరాజయ్య హాజరైనారు. జనరల్‌బాడీలో ధిల్లీయాత్ర విశేషాలు క్లుప్తంగా వివరించారు తర్వాత 15 మందితో కార్యవర్గంఎన్నికయింది.

దీనికి ప్రధాన కార్యదర్శిగా శ్రీ అల్లూరి నరయ్య, సహాయ కార్యదర్శి శ్రీ అరి మూలం రాజయ్య ఎన్నికైనారు.

శ్రీ ఏ. కె. గోపాలన్‌కు బహిరంగలేఖ

కొల్లాపూర్, 30-9-66

అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు మహబూబ్‌నగర్ జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోపాలరావుగారు యిలా ఒక 'బహిరంగ లేఖ'ను వ్రాశారు.

"సెప్టెంబరు 15 న కేంద్ర కిసాన్ కౌన్సిల్ చేసిన తీర్మానం పాక్షికంగా నిరసనీయ ధోరణిలో వున్నది.

ప్రజాసంస్థల ఐక్య కార్యాచరణకు, యీ తీర్మానం ఉపయోగకరంగాలేనని నా భావం. ఈ తప్పుకు వైఖరి, సమితి కార్యాచరణ నుండి కాంగ్రెసుకు వ్యతిరేకంగా జరిపే పోరాటం నుండి, ప్రజలనుండి మళ్ళించేదిగా వుంది, ఇలా జరగడంఅంటే, కాంగ్రెసు మన బలహీనతవల్ల బలం పుంజుకుంటున్న అభివృద్ధి నిరోధకశక్తులకు అవకాశం కల్పించినట్టే అవుతుంది.

1964-65 సంవత్సరంలో జరిగిన మహాసభలలో రాష్ట్ర, జిల్లా కమిటీలను యెన్నుకున్నారు. నియమావళి ప్రకారమే ఈ మహాసభను జరిపాం. అందువల్ల కేంద్ర కిసాన్ కౌన్సిల్ తన కలంపోటుతో, ఈ కమిటీలను రద్దుచేయలేదు.

అన్ని స్థాయిలలోనూ కిసాన్ సభ కార్యక్రమాలను వృద్ధిచేయడానికి, సంయుక్తంగా పనిచేయటానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదన ఒకటి అవసరం, అలాంటి ప్రత్యామ్నాయ ప్రతిపాదన అంగీకారాయోగ్యంకూడా, ఈ పరిస్థితులలో కిసాన్ సభవంటి ప్రజాసంస్థ బక్కచిక్కంగాపుండి దేశంలోని ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులను సమీకరించడానికి ఉపయోగిగా పనిచేయాలి.

కాబట్టి ఆంధ్రరాష్ట్రంలోని, మహబూబ్ నగర్‌జిల్లా కిసాన్‌సభ తరపున, నిర్మాణానికి సంబంధించి, కేంద్ర కిసాన్ కౌన్సిల్‌తీర్మానాన్ని అమలుపరచడంఅయితే చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ సంస్థ ఉమ్మడి కార్యాచరణకు సంబంధించి అంగీకృత పరిష్కారమార్గం కనుగొనేందుకు వీలుగా కొంత వ్యవధి యివ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన బాహాబాహీ దాడులకు పై మొత్తంగా చర్చించడానికి యింకొక కేంద్ర కిసాన్ కౌన్సిల్ సమావేశం జరుగాలని మీరు విజ్ఞప్తి చేస్తున్నాను.

సుప్రీంకోర్టుకు గుంటూరు కౌన్సిల్ అప్పీలు చేస్తుందా?

ప్రతివాదానికై పన్ను చెల్లింపుదార్ల సంఘతీర్మానం

గుంటూరు, అక్టోబరు 7

గుంటూరు పన్ను చెల్లింపుదార్ల సంఘం తరపున చిత్రా, అగ్రహారం, ప్యాప్తిరీ వార్డులాలాపేట, వార్డుల సమావేశం శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో జరిగింది. అనేకులు హాజరైనారు. సభకు మాజీ చైర్మన్ శ్రీ రావూరి వెంకట సుబ్బారావు ప్రారంభించారు.

అధ్యక్షత వహించిన శ్రీ అక్కినపల్లి లక్ష్మీనారాయణ (రిటైర్డు ఇంజనీరు, పన్ను చెల్లింపుదార్ల సంఘ అధ్యక్షుడు) మాట్లాడుతూ 1960 వసంవత్సరంలో పన్నులు పెంచిన విధానం అక్రమం, దుష్ట సమ్మతం కాదని. అసమంజసమని అన్న హైకోర్టు తీర్పు దరిమిలా కూడా పురపాలక సంఘం సుప్రీంకోర్టుకు తిరిగి అపీలుకువెళ్ళ నిశ్చయించినందుకు తమ విచారాన్ని వ్యక్తపరచారు. తీర్పులోనిఅంశాలను వివరిస్తూ పుచ్చోగలు తమ విధులపట్ల నిర్లక్ష్య వైఖరికి వారు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు.

యీ వివాదం సుప్రీం కోర్టుకు గనుక వెళ్ళితే తాము ప్రతిఘటించు తప్పదని, అట్టుకానిచో పన్నులు చెల్లించువారు తమ దాకీలు, వంటలు వేలు రూపాయలలో పురపాలక సంఘానికి యివ్వవలసి రాగలదని చెప్పారు. పన్నుచెల్లింపుప్రతివాద సంఘంలో సభ్యత్వంపొంది అవసరమైనప్పుడు సుప్రీం కోర్టులో వాదించుటకు తగిన ఆర్థిక బలాన్ని సమకూర్చుకొని పన్నుదారులు కావాలన్నారు.

శ్రీ గుండు కృష్ణమూర్తి జమీందారు, పరపాలరావు పన్నుల లక్ష్మీనారాయణ, శాస్త్రిరావు ఉన్యాసించారు.

సుప్రీంకోర్టుకు అప్పీలు చేయుటాన్ని నిరసిస్తూ మునిసిపాలిటీ వారిని క్రింది మూడు కోర్టుల తీర్పులదృష్ట్యా తిరిగి అప్పీలు చేయటం ప్రజా ద్రవ్యాన్ని దుర్వినియోగం చేయటమని నినాదిస్తూ అప్పీలును వెళ్ళటాన్ని నిలిపివేయవలసిందిగా తీర్మానించు.

అవసరమైతే సుప్రీంకోర్టులో వాదింపవలసిందిగా తీర్మానించారు.

సూరత్ ఆంధ్ర అభ్యుదయ సమాజ్

సూరత్, అక్టోబరు 4

గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో ఒక సంవత్సరము నుండి ఆంధ్ర అభ్యుదయ సమాజ్ పని చేయుచున్నది. ఈ సంవత్సరము అధిరిజిష్టర్ చేయబడింది. సెప్టెంబరు 18 న దాని ప్రథమ వార్షికోత్సవం జరుపబడింది. సభలో మొదట వినోద కార్యక్రమములు జరిగినవి. అనంతరం జరిగిన మహాసభకు సెంట్రల్ స్కూల్ టీచర్ శ్రీ కె. వి. రామశర్మ అధ్యక్షత వహించారు. సూరత్ మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ గోవర్ధనదాస్ సభకు ప్రధాన అతిథులుగా వచ్చారు. సమాజ్‌వారు వారుకోరినట్లు రెండు చోట్లత్వరలో రెండుతెలుగు ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయగలమని ఆయన వాగ్దానం చేశారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అమృత్‌భాయ్‌దేశాయి గూడా ప్రసంగించారు. వచ్చిన పాఠశాల నేర్పరచుటకు విద్యా, వైజ్ఞానిక, కళారంగములలో అభివృద్ధిని సాధించుటకు ఉదారులైనసోదర ఆంధ్రులనుండి సహాయము గైకొనుటకు నిర్ణయించబడింది.

క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ కూరపాటి నర్సయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ సంజీవయ్య, శ్రీ జె కిషన్, కార్యదర్శి: శ్రీ పాపని వెంకటేశం, సహాయ కార్యదర్శులు: శ్రీ గుడిమెల్ల భిక్షపతి, శ్రీ చెన్నరాంనర్సయ్య, కోశాధికారి: శ్రీ కొదుమూరి వెంకటయ్య, సభ్యులు: శ్రీయుతులు మరియాల రాములు, దేవరపల్లి కనకయ్య, కూరపాటి చిన్నయ్య, చెలుమల్ల రామయ్య, బాసాని మల్లయ్య, గొనె నారాయణ, కందగట్ల రామస్వామి, వేముల శంకర్, గుడ్ల మల్లయ్య, పెండెంస్వామి, మేకవెంకటయ్య.

తెనాలి, అక్టోబరు 6

తెనాలి తాలూకాలో గల ఉన్నత పాఠశాలలలో ఎస్. ఎస్. యల్. సి. పరీక్షలో నూటికి నూరుమంది ఉత్తీర్ణులైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీయుతులు జి. సీతారామయ్య (కొల్లూరు), వి. రామమోహనరావు (పోనేవూడి), ముత్తేవి శేషాచార్యులు (పెదపాలెం), జె. యల్. ప్రహ్లాదరావు (తుమ్మని). సి. కోటిరెడ్డి (కొల్లిపర) గార్లను స్థానిక రోటరీక్లబ్ వారు సన్మానించారు. సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ కల్లూరు కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ బాలసుబ్రహ్మణ్యశర్మచే పాట్నాలో సంగీత గోష్ఠి

రాజమండ్రి, అక్టోబరు 4

పాట్నాలో ఇటీవల రవీంద్ర భవనములో ఆంధ్రా, కేరళ, సౌత్‌ఇండియన్ అసోసియేషన్‌ల తరపున సంగీత సామ్రాట్ శ్రీ యం. యస్. బాలసుబ్రహ్మణ్య శర్మగారి గాత్ర కచేరి జరిగినది. పక్కవాద్యములు శ్రీ కంఠంపాటి లక్ష్మీనారాయణ శాస్త్రి (కాకినాడ), వైలిన్ శ్రీ నందివాడ మల్లికార్జునరావు (కాకినాడ). మృదంగం శ్రీ టి. అంబరం కంజరా వాయించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ నరసింహంగారు విద్వాంసులు విద్వత్ప్రతిభను ప్రశంసించారు. ఈ సభకు అనేకమంది ఆంధ్రులు, దాక్షిణాత్యులు, బీహారు ప్రజలు వచ్చి కచేరి విని బ్రహ్మానందపడినారు. ఆంధ్రా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యం. వి. రమణమూర్తిగారి చందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

19-9-66 తేదీన పాట్నా రాజభవనంలో భారతదేశ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి సమక్షమున శ్రీ యం. యస్. బాలసుబ్రహ్మణ్య శర్మగారి గాత్ర కచేరి జరుపబడినది. బీహారు ముఖ్యమంత్రి, మరి తర మంత్రులు శర్మగారి ప్రతిభను కొనియాడారు. బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగారు శర్మగారికి బంగారు పతకము, సర్టిఫికెట్టు యిచ్చి గౌరవించారు. శ్రీమతి ఇందిరా గాంధి కళాకారులు సందిరిసీ అభినందించారు. కె. లక్ష్మీనారాయణశాస్త్రిగారు వైలిన్, యస్. మల్లికార్జునరావు మృదంగం, టి అంబరం కంజీరా వాయించారు. జన గణ మనతో సభ జయప్రదముగా ముగిసినది.

పలాసాలో అగ్నిప్రమాదం

ఏలూరు, అక్టోబరు 4

స్థానిక రైల్వే కంట్రాక్టరు ఆఫీసు నమంలో సెప్టెంబరు 27 న అగ్ని ప్రమాదం జరిగి పుమారు రు. 10,000 లు నష్టం సంభవించింది. సోంపేటనుండి అగ్నిమాపకదళం వచ్చి మంటలను ఆర్పివేసింది.

ఉద్యోగుల జీతాల నిరాకరణ

రాజమండ్రి, అక్టోబరు 5

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను అనుసరించి అక్టోబరు 1 వ తేదీన రాజమండ్రిలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు జీతాలను తీసుకొన నిరాకరించారు. (వి. వి)

తన మార్పును గుర్తించక ఇతరులను విమర్శించడం శ్రీ నంబూద్రిపాద్‌కు పరిపాటి

జనశక్తిలో 27-9-66 న భారత కమ్యూనిస్టుపార్టి బొంబాయి మహాసభ తీర్మానాన్ని గురించి ప్రస్తావిస్తూ "మన్సిలీగు (1964 లోను, ఇప్పుడూ) పరిస్థితిపై తీర్మానం అమోదించిన ఒకటిన్నర సంవత్సరాల కాలంలోపలే వారు కొత్తబాటను త్రొక్కారు. మన్సిలీగుతో కార్యక్రమ ఐక్యత దానితో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచడం యిదే వారి కొత్తబాట. శ్రీ మొహిత్‌సేన్ వారి అనుయాయులు ప్రాతినిధ్యం వహిస్తున్న మితవాద, అవకాశవాద, దుందుడుకు విధానంపై చరిత్ర ఎంత క్రూరంగా తన పగ సాధించింది" అని మార్క్సిస్టు డిమ్యూనిస్టునాయకులు శ్రీ నంబూద్రిపాద్ వ్రాశారు.

శ్రీ నంబూద్రిపాద్ తన తప్పును తెలుసుకొనుటకు బదులు యితరులను అపహాస్యం చేయడం సరియైనపనికాదు ఇంతకుముందు మధ్యంతర ఎన్నికల్లో మన్సిలీగుతో ఎలాంటి కార్యక్రమ ప్రాతిపదిక లేకుండానే, వారి దృక్పథంలో మార్పు రాకమునుపే ఇపిఅంటే, ఇక వాటి విధానాలను సంబంధించినంతవరకు విదేశాంగ విధానంలో కాంగ్రెస్‌కంటే గూడా మరింత అభివృద్ధి నిరోధకమైన వైఖరిని అవలంబిస్తున్నాయి. అలా కాక అభివృద్ధినిరోధక, మితవాద, మతతత్వపార్టీలైన స్వతంత్ర, జనసంఘ పార్టీలతో సాధారణ ఐక్యసంఘటన ఏర్పాటు చేసుకొనే సమస్య ఉత్పన్నమౌతుందా అంటే లేదు. ఎదుచేతనంటే అని అనుసరించే సిద్ధాంత రాజకీయ విధానాలు అలాంటివి. ఆ విధానాలతో కమ్యూనిస్టుపార్టి నిరంతరం పోరాటం కొనసాగించవలసి వుంది. పైపెచ్చు అని పి. యస్. పి అఖిలభారత సోషలిస్టుపార్టీలకంటే కూడా ప్రాథమికంగా కమ్యూనిస్టు వ్యతిరేకతను కలిగిఉన్నాయి" అని వ్రాశారు.

అయితే ఆ మితవాదశక్తులను గురించి శ్రీ నంబూద్రిపాద్ తన పార్టి కార్యక్రమంలో 20—4—66 జనశక్తిలో ఏమి వ్రాశారో చూడండి, "ఏమాత్రం ఇంగితజ్ఞానం కలవారైనా స్వతంత్ర, జనసంఘ లాంటి పార్టీలు ప్రతిపాదిస్తున్న విధానాలు దేశ ఆర్థిక రాజకీయ జీవితం వినాశనానికి దారితీస్తాయని అనికోరు".

అంతేకాదు. ఈనాడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మొత్తం పార్టీలన్నీ ఏకం కావాలంటున్నారు. మరి యీ మార్పుకు కారణమేమిటి? మరి వారి మునాయివాదు వారే పక్షము మార్చుకొన్నారేమో చెప్పుతారా?

ఈనాడు ఆయన వ్రాసిన ముసాయిదాలోని దానికి వ్యతిరేకంగా ఏడాది కాలం గడువక ముందే కేరళ ఎన్నికల్లో ఆ (పి. యస్. పి. యస్-యస్. పి) పార్టీలతో కలసి ఐక్య సంఘటనగా కలసి పని చేశారు (మరి ఆయన అవకాశవాద దుందుడుకు విధానంపై చరిత్ర ఎంత క్రూరంగా పగసాధించిందని వారు అనుకున్నారా?) అందువల్ల కాలానుగుణంగా సోషలిస్టుపార్టి మన్సిలీగుల దృక్పథాన్నిబట్టి ప్రజల్లో వచ్చే చైతన్యాన్నిబట్టి మార్పు కొంటూండటం సహజం.

కావున భారత కమ్యూనిస్టు పార్టిని అవహేళ్యం చేయడానికి ముందు స్వంత వ్యవహారంలో ఎంత మార్పు వచ్చిందో దానికి కారణమేమో ఆయన ఆలోచించాలి.

"నా యిష్టమొచ్చిన వేదికే నిలుస్తాను భారత కమ్యూనిస్టుపార్టిని" అని మొన్న మొన్నటే ఆయన ప్రకటించారుగదా? ఈ దినం అన్ని పార్టీల ఒత్తిడివల్ల తెలుసుకొని కమ్యూనిస్టుపార్టిని మామూలు చేసుకోనే నిలుస్తానని ఒప్పుకోవలసి వచ్చింది. కావున దేశంలో వచ్చే మార్పులను గమనించి మార్పు పంచిదైతే అందరూ అందిపోకుండ కలవడం మంచిదే. అందరూ మంచివైపుకు మారాలని మన పార్టీల ప్రధాన మైన కోర్కె. మాపాలసీయొక్క ప్రధానోద్దేశం యీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలిసివచ్చే వర్గాలన్నిటిని ఐక్య సంఘటనలో తీసుకరావడం ద్వారానే జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పరచగలమనేది. అందువల్లనే బొంబాయి తీర్మానాన్ని మార్చుకోవలసిన అవసరం లేదు మాకు.

సంగినేని పల్లెలో రైతు సంఘసభ

గ్రామీణుల ఐక్యతకు నాయకుల ప్రశంసలు

కొల్లాపురం, అక్టోబరు 3

మహబూబ్‌నగర్‌జిల్లా, కొల్లాపురం తాలూకా సంగినేనిపల్లి రైతుసంఘ అధ్వర్యాన శ్రీ సి. నారాయణరెడ్డి అధ్యక్షతన సెప్టెంబరు 23 న రాత్రి బహిరంగసభ జరుపబడింది స్థానికసమస్యల గురించి శ్రీ సందెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు, కూలీలంతా ఐక్యమై తమ సమస్యల పరిష్కారానికై ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోను న్న భారీకాలువ భూమి ఒక ఎకరమును, పాఠశాలకై విడిసించిన దాన్ని, ఎద్దుల నర్సింహారెడ్డి అనేవ్యక్తి ఆక్రమించుకొన్నందున దానిపై పంచాయతీ బోర్డు చర్యతీసుకోవాలని కోరారు. నాలుగు సంవత్సరాలకు పూర్వము పంజాగైన స్కూలు బిల్డింగును కట్టుకొనుటకు ప్రజలంతా శ్రోర్వదాలని చెప్పారు. ప్రస్తుతము గ్రామశాఖశాలలో 100 విద్యార్థులున్నప్పుడు ఒకే ఉపాధ్యాయుడు పని చేయుకాలమని, రెండవ ఉపాధ్యాయుని నియమించుటకు పంచాయతీ సమితి వెంటనే చర్య తీసుకొని విద్యాభివృద్ధికి తోడ్పడాలనికోరారు.

తర్వాత శ్రీ వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులు రోజుకు రోజు బూర్జుగ్రస్తులౌతున్నారని, రైతులు తమ సమస్యల పట్ల శ్రద్ధ వహించి సమిష్టి చర్యలు జరుపుకొని బాగుపడుటకు ప్రయత్నించాలని కోరారు.

మహబూబ్‌నగరజిల్లారైతుసంఘప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోపాలరావుగారు మాట్లాడుతూ కొల్లాపురంతదితర తాలూకాలలో వర్షాభావమువల్ల పూనపైరులు లేకపోవడం మొత్తం మీదపరిస్థితి కేవలం రెండు భాగానికి మించదని. అందువల్లకరువుపరిస్థితులు, పశులకుమేతకొరతఎన్నడూలేనంతగాయిందు రైతాంగము ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. ప్రభుత్వంతీవరస్థితి ఇప్పటికుండే గ్రహించాలని, విరివిగా సహాయ కార్యక్రమాలు చేపట్టి చొరవతీసుకుంటే తగినంత ధాన్యాన్ని సప్లయిచేయాలని విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వము మూలనసమస్యలలో ఒకటి కూడ పరిష్కరించుటకు నిరాకరించుటవల్ల దాదాపు 1 లక్ష 50 వేల ప్రజలు ఢిల్లీ యాత్ర జరిపారని, పార్లమెంటు దృష్టికి తెచ్చి ఇందిర ప్రభుత్వము అసమర్థమైనదని అందుకై గడ్డి దినాలని దేశమంత కమ్యూనిస్టుపార్టి పిలుపించిందన్నారు. రైతు కూలీలు తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు ఉద్యోగులు దండాలపెట్టుట, పైరవీలు చేసుకొనుట మాని సత్యాగ్రహ పద్ధతులు అవలంబించాలని విజ్ఞప్తిను చేశారు. పిడేశాలలో నిరుద్యోగభృతి నిరుద్యోగులకు ఇవ్వబడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వము నిరుద్యోగ సమస్యను పరిష్కరించకపోగా నిరుద్యోగ భృతిని కూడా కల్పించడము లేదని విమర్శించారు

ఆగ్రా కళాశాల విద్యార్థుల ఊరేగింపుపై లాఠీచార్జి

భౌతికశాస్త్ర విభాగ అధిపతితోపాటు తొమ్మిది మందికి గాయాలు

ఆగ్రా నగరంలో సంపూర్ణ హర్తాళ్

ఆగ్రా, అక్టోబరు 8

ఆగ్రా కళాశాల విద్యార్థుల ఊరేగింపుపై పోలీసులు లాఠీచార్జి జరిపిన ఫలితంగా భౌతికశాస్త్ర విభాగ అధిపతి డా. ఏ ఖండేల్వాల్‌తోసహా తొమ్మిది మంది గాయపడ్డారు.

ఆగ్రా కళాశాల ఆవరణలో సభజరిపిన అనంతరం విద్యార్థులు ఊరేగింపు జరుపుతుండగా ఈ లాఠీచార్జి జరిగింది.

గత గురువారం కరోలీ విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులకు నిరసనగా హర్తాళ్‌కు విద్యార్థుల నిన్నటి పిలుపునందుని ఆగ్రా నగర ప్రజలు నేడు సంపూర్ణ హర్తాళ్ జరిపారు.

ఆ కాల్పులలో ఒకవిద్యార్థి మృతిచెందాడు.

విద్యార్థి మృతికి సానుభూతిగా విద్యార్థులు సభ జరిపారు. ఊరేగింపుగా వస్తున్న విద్యార్థులను చెదరగొట్టడానికై పోలీసులు లాఠీచార్జి చేశారు.

విద్యార్థులప్రదర్శనపై కాల్పులు తగదు

కాంగ్రెసు యం. పి. ల అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

విద్యార్థుల ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరపరాదని నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో పలువురు చెప్పారు.

సమావేశం హోం మంత్రి శ్రీ నందా యిండ్లో జరిగింది. శ్రీ నందా ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు.

నేడు పార్లమెంట్ లో పాల్గొన్న పార్లమెంటు సభ్యులు పార్టీ కార్యవర్గం సభ్యులు.

హైద్రాబాద్‌లో ఆహారశాఖ ఉద్యోగుల ప్రదర్శన

హైద్రాబాద్, అక్టోబరు 8

తప్పుడు అంచనాల ఆధారంగా అనేకమంది ఉద్యోగుల్ని రిట్రెంచ్ చేయటానికి ప్రభుత్వం యత్నించుతున్నందుకు హైద్రాబాద్‌లోని ఆహారశాఖ ఉద్యోగులు ఈ రోజు నిరసన ప్రదర్శన జరిపారు.

దక్షిణ-మధ్య రైల్వే మండలంలో రైళ్ళ వేగం హెచ్చింపు

ఆలోచనలోగలదని జనరల్ మేనేజరు వెల్లడి

హైద్రాబాద్, అక్టోబరు 8

దక్షిణ-మధ్య రైల్వేమండలంలో వేగంగా పోయే రైళ్ళను ప్రవేశపెట్టడానికి, గంటకు 60 మైళ్ళకు, తర్వాత దశలవారీగా మరింతగాను వేగాన్ని హెచ్చించడానికి త్వరలోనే ప్రయత్నిస్తామని జనరల్ మేనేజరు శ్రీ డి. యల్. చోప్రా నేడు చెప్పారు.

గూడ్స్ రవాణాను కూడా ప్రమేయపరచడం చేస్తామనీ చెప్పారు.

రైల్వేలు ప్రభాసమైన ప్రయాణ సాధనాలుగా మనగలగాలంటే, రైళ్ల వేగాన్ని హెచ్చించవలసిన అవసరం వుందని కూడా ఆయన పత్రికావిలేకరులు గిల్టుకు తెలియజేశారు. వేగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రస్తుతం వున్న రైళ్ల నిర్మాణాన్ని అభివృద్ధి పరచాలనీ, రైళ్లను తరగతులవారీగా విభజించాలనీ, వాటి సరకును క్రమబద్ధంచెయ్యాలనీ, ఆటోమేషన్, యాంత్రికీకరణల ద్వారా వాటిని ఆధునిక మొర్చాలనీ చెప్పారు.

ఖాజీపేట, వరంగల్ స్టేషనును అభివృద్ధి పరుస్తామనీ, సికింద్రాబాదు తదితర స్టేషన్లలో ప్లాట్‌ఫారాలను విస్తృతం చేస్తామనీ చెప్పారు.

చంద్రగిరి నుండి తిరుమలకి విద్యుత్తంత మార్గం

తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ ఆందోళన

తిరుపతి, అక్టోబరు 8

విద్యుత్తంత మార్గాన్ని తిరుపతి నుండి తిరుమలకి కూడా, చంద్రగిరినుండి తిరుపతికి వెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి మున్సిపాలిటీ అనుమతి ఇవ్వనందుకు తిరుపతి మున్సిపల్ కౌన్సిలు "తీవ్రఆందోళన"కు పూనుకుంటోంది.

రెండవ ఘాట్ రోడు కూడా అనుమతించనందుకు నిన్న యిరువైన కౌన్సిలు ప్రభుత్వాన్ని కోరింది.

ఎన్నికల ప్రచారం అయిపోయాక ఇదా? ఎన్నికలకై వెనకాడు.

అలహాబాద్‌లో విద్యార్థులపై పోలీసు లాఠీచార్జి

అలహాబాద్, అక్టోబరు 8

అలహాబాద్‌లో ఈరోజు విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి జరిపారు. మొత్తం 25 మంది గాయపడ్డారు. పోలీసులకు, విద్యార్థులకు జరిగిన సంఘర్షణలో 12 మంది పోలీసులు గాయపడ్డారని అధికారులు చెప్పారు.

ఈ సందర్భంగా, ఐదుగురిని అరెస్టు చేశారు.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ముజఫర్ హుస్సేన్ ఇంటి ముందు, 500 మంది షా విద్యార్థులు నేటిరాత్రి ప్రదర్శన జరిపిన సందర్భంగా పోలీసులు లాఠీచార్జి చేశారు.

విద్యార్థులు ఆయన యింటిపై రాళ్ళు విసిరారనీ, వరాండాలోవున్న కొన్ని సామానులు తగులపెట్టారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

ఇంటిముందునుండి వెళ్ళిపోవలసిందిగా, మంత్రి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారనీ, కానీవారు అలా చేయకపోవడంతో పోలీసులు లాఠీచార్జీ చేశారని పోలీసుల కథనం.

అంతకు ముందు విద్యార్థి కార్యావరణ సంఘం, చౌక్ ప్రాంతంలో పూర్వ గడియారపు స్తంభం ముందు విద్యార్థులొకరు నిరాహార దీక్ష ప్రారంభించుతారని ప్రకటించారు.

రాత్రి 9-30 గంటలకు చౌక్‌లో బహిరంగ సభ జరిపారు.

విద్యాసంస్థల మూసివేత

గ్రామీణ పట్టణ ప్రాంతాలలోవున్న అన్ని విద్యాసంస్థలను దసరా సెలవుల చివరవరకూ మూసివేయ వలసిందిగా అలహాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ నేడు ఆదేశించారు.

పోలీసు సీనియర్ సూపరింటెండెంటు రాధేశ్యామ్ పత్రికలవారితో ప్రసంగిస్తూ డా॥ ఖండేలామా ఊరేగింపుకు నాయకత్వం వహిస్తూ వుండగా, విద్యార్థులను పెళ్ళిపోవలసిందిగా తెలియచేశామనీ, కాని అలా వెళ్ళిపోనందున లాఠీచార్జి చేయవలసి వచ్చిందని చెప్పారు.

డా॥ ఖండేలామా పత్రికలవారితో ప్రసంగిస్తూ విద్యార్థులకు 20 గజాల దూరంలో వుంది వారిని వెళ్ళిపోమ్మని చెపుతూవుండగా పోలీసులు తనను లాఠీతోమోదారనిచెప్పారు. విద్యార్థుల ఊరేగింపువెంట వెళ్ళవలసిందిగా జిల్లాఅధికారులు పోలీసులు తనకు తెలియచేశారనీ, తమ ఆగ్రా కళాశాలలోని కొంతమంది ఉపాధ్యాయులు శాంతియుత కార్యకలాపాలలో పాల్గొంటున్నారని చెప్పారు.

ఆగ్రా డివిజన్ కమిషనర్, జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ తర్వాత శ్రీ ఖండేలామా వద్దకు వెళ్ళి తమ సానుభూతిని తెలియపరచారు.

విద్యార్థుల నిరాహార దీక్ష

స్థానిక అధికారులచేత, విద్యార్థుల డిమాండ్లను అంగీకరింపచేయాలనీ, ఆగ్రాలోవున్న విద్యార్థుల నందరినీ ఏకుదల చేయాలనీ, 144 సెక్షన్‌ను ఉపసంహరించాలనీ డిమాండుచేస్తూ జిల్లా మేజిస్ట్రేటు నివాసగృహం ముందు యిద్దరు విద్యార్థి నాయకులు నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఫిరోజాబాద్‌లో ఊరేగింపు

ఫిరోజాబాద్‌లో నిన్న జరిగిన పోలీసు కాల్పులకు నిరసనగా, ఈరోజు విద్యార్థులు ఫిరోజాబాద్‌లో ఊరేగింపు జరిపారు. కర్ఫ్యూ యింకా అమలులో వుంది.

ఫిరోజాబాద్‌లో నిన్న జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరిపించాలని ఆగ్రా జిల్లా మేజిస్ట్రేట్, అడిషనల్ మేజిస్ట్రేటు తెలియపరచారు.

వివిధ జిల్లాలనుండి వచ్చిన వార్తల ప్రకారం రాష్ట్రమంతటా ప్రశాంతంగా వున్నదని తెలుస్తున్నది.

లక్నోలో ప్రభుత్వ ఐస్కూలు విద్యార్థులు రాళ్ళు రువ్వారనీ, తర్వాత పోలీసులు వెంటతిరిగి విద్యార్థులు వెళ్ళిపోయారనీ అధికారులు చెప్పారు.

రాష్ట్రవ్యాపితంగా ఉద్యోగుల కార్మికుల నిరసన ప్రదర్శనలు

25 శాతం వేతనాలు పెంచాలని కోరుతూ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 9

ఉద్యోగుల సంస్థల, కార్మిక సంఘాల ప్రతినిధుల సమన్వయ కమిటీ పిలుపునందుకొని ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు మొత్తం 5 వేలమందికిపైగా మొన్న విశాఖపట్నంలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. మునుపెన్నడూ విశాఖపట్నంలో ఇంత పెద్దయెత్తున ఉద్యోగులు ప్రదర్శనలో పాల్గొనలేదు.

యస్. జి. వో. క్లబ్‌వద్ద ప్రారంభమైన ఊరేగింపులో ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆస్పత్రి ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు, యూనివర్సిటీ హాస్టల్ పనివారు ఉన్నారు. పోర్టు వర్కర్సు యూనియన్ ప్రారంభమైన హార్బర్ కార్మికుల ఊరేగింపు టర్నర్‌బాస్కెట్‌వద్ద కలిశారు. రైల్వే యార్డు షిప్‌యార్డు కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, రిటైర్డ్‌వర్కర్లు కూడా ఇక్కడనే ప్రధాన ఊరేగింపులో చేరారు.

లూథర్ కరంపీ పనివారు ఎ. వి. ఆర్. కాలేజీ సెంటర్‌లో ప్రదర్శనలో కలిశారు. నగర వీధులగుండా సాగిన ఈ ప్రదర్శన మున్సిపల్ స్టేడియంవద్ద జరిగిన బహిరంగ సభతో ముగిసింది.

మొత్తం 23 సంఘాల ప్రతినిధులు ప్రదర్శనలోనూ సభలోనూ పాల్గొన్నారు.

యస్. జి. ఓ. అసోసియేషన్ నాయకులు శ్రీ ఆర్. శ్రీనివాసరావు మున్సిపల్ స్టేడియంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ యమ్. వి. భద్రం, శాసనమండలి సభ్యులు యస్. సోమయాజులు, సభలో ప్రసంగించారు. 25 సంఘాల నాయకులు వేదికపై ఆసీనులయ్యారు.

సమన్వయ కమిటీ రూపొందించిన 20 అంశాల కోర్కెలపత్రాలను శ్రీ డి సి హెచ్. తిరుపతిరాజు ప్రతిపాదించగా సభ ఆమోదించింది.

అనకాపల్లిలో

అనకాపల్లిలో నిన్న ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులతో అరమైలు పొడవు ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం జరిగిన సభలో యస్. జి. వో. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

ఉద్యోగులు కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ సభలో తీర్మానించారు. 20 అంశాలుగల కోర్కెల పత్రాలకను సూచించి ప్రత్యేక తీర్మానం ద్వారా సభ ఆమోదించింది.

జీవితభీమా సంస్థ ఉద్యోగులు, టెలిఫోన్, మున్సిపాలిటీ ఉద్యోగులోసహా అనేక సంస్థలు ఈ ప్రదర్శనలోనూ, సభలోనూ పాల్గొన్నాయి.

కడపలో

బ్యాంకుల్ని తక్షణం జాతీయం చేయాలి, ఆహార ధాన్యాల దోపు వ్యాపారాన్ని ప్రభుత్వ

(మిగతా 2 వ పేజీలో)

సమర సమితి

(1 వ పేజీ తరువాయి)

ఈ దిశగా వారిని ఈసమస్యలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు, హర్కిస్టుపార్టీ నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య, ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, శ్రీ చెలసాని వెంకటరత్నం (క. స.) (కౌన్సిలర్) శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (క.స.) శ్రీ తమ్మిన పోతరాజు ఎం. ఎల్. ఏ. (క. కమిటీ) శ్రీ చెన్నుతిరుమలరావు (క.క) శ్రీ ఎం. నారాయణ (ఎస్. ఎస్. పి.) శ్రీ సి. హెచ్. పి. రాము (యస్. యస్. పి.) శ్రీ యం. ధాన్యకరరావు (సి. డబ్ల్యు. డి.), శ్రీ టి. సింహాచలం (మున్సిపల్ లేబర్ యూనియన్), శ్రీ యు రామచంద్రరాజు (సి.టి.యు సి.), శ్రీ ఎస్. వి. సుబ్బరాజు (సి.టి.యు సి.), శ్రీ సోడుబు (యువా కార్మికసంఘం), శ్రీ బి. ఎల్లారావు (యువజన సంఘం), శ్రీ ఎస్. రంగారావు (యువజన సంఘం), శ్రీ కె. రాజేశ్వరరావు (విద్యార్థి ఫెడరేషన్), శ్రీ బెల్లపు శ్రీరాములు (విజయవాడ సైకిల్ రిక్షా వర్కర్స్ యూనియన్) శ్రీ టి. వెంకటేశ్వరరావు (ఆర్. టి. సి.) శ్రీ ఎం.ఎస్.ఆర్. కృష్ణ(సిమెంటు వర్కర్స్ యూనియన్).

వీరుగాక విద్యార్థి ఫెడరేషన్ తరపున మరొకరిని, రిక్షా యూనియన్ తరపున మరొకరిని తీసుకోవటం జరుగుతుంది. బంద్ ఉద్యమంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చే యితర ప్రజాసంఘాలనుంచి ప్రతినిధులను కోఆప్టు చేసుకొనేందుకు పట్టణ ప్రజాసమర సమితికి అధికారమిస్తూతీర్మానించటంజరిగింది.

ఈ పట్టణ ప్రజాసమరసమితికి శ్రీ వెల్లంకి సుబ్బారావు, శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, శ్రీ బూరాడ సీతారామయ్య కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.

ఈ సమస్యలో సుమారు తీర్మానాలు కూడా చేశారు.

విజయవాడలో కిలో బియ్యం 61 నయాపైసలకు అమ్మించుటకై ఉభయకమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ తమ్మిన పోతరాజు ప్రభృతులు నిరవధిక నిరాహారదీక్షపూని, విజయవంతం జరిపించి ఈ సమస్యపై అశేషప్రజాసీకాన్ని సమీకరించి విజయం సాధించినందుకు యీ సమస్య తన హర్షాన్ని ప్రకటిస్తూ తీర్మానించింది. నిరాహారదీక్షలో పాల్గొన్నవారిని హృదయపూర్వకంగా అభినందించింది.

విజయవాడ పట్టణంలో సభలు, సహపంక్తులు జరుపుటకు తమ అనుమతి ముందుగా పొందాలని విజయవాడ ఎ. ఎస్. పి. అనుమతి జరిపిన ఉత్తర్వును తీవ్రంగాఖండిస్తూ, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సమస్య మరొక తీర్మానాన్ని చేసింది.

అన్ని వర్గాల వారికి విజ్ఞప్తి

కార్మికులు, దుకాణదారులు, ప్రభుత్వ కార్యాలయాలోద్యోగులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టణంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ బంద్‌ను పూర్తిగా జయప్రదం చేయాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ముక్త కంఠంతో అసమ్మతి తెలియ చేయాలని యీ సమస్య విజ్ఞప్తి జేసింది.

సమస్య అధ్యక్షవర్గం తరపున ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ తుమ్మల చౌదరి ప్రసంగిస్తూ, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసనగా ఈ నెలాఖరులో ఆంధ్రప్రదేశ్ బంద్ జరుగుతుందని, బంద్ విజయవంతం నిర్వహించటానికి త్వరలోనే తెలియగలదని చెప్పారు.

ఈ నెల 12 వ తేదీన ఏలూరునుండి బంద్ ఉద్యమ ప్రచారకవారం తమ నిర్వచన ప్రారంభిస్తున్నదని తెలిపారు.

ఉభయ కమ్యూనిస్టు నాయకులకు అభినందన

కిలో బియ్యం 61 నయాపైసలకు అమ్మించాలని డిమాండుచేస్తూ 8 రోజులు నిరాహారవ్రతం జరిపిన కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రభృతులను, నాలుగు రోజులు నిరాహారవ్రతం జరిపిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తమ్మిన పోతరాజు ప్రభృతులను అభినందిస్తూ ఐక్య రాష్ట్రావరణ ద్వారా ధరల అహారఅంచనాలోద్యమంలో విజయంసాధించడంజరిగిందని, ఆంధ్రప్రదేశ్‌లో ఐక్యకార్యాచరణను విజయవాడ ఉద్యమాన్ని అనుసరించి ఉద్యమిస్తుందని అన్నారు ఎక్కడ ఏవిధమైన ఐక్య తప్పకూలు జరుగుతున్నా ప్రతిపక్ష పార్టీలన్నీ వాటిని బలపర్చవలసిన అవసరం వుందని చెప్పారు. ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఇతర ప్రజాసీకంతో పాటు విద్యార్థులు ముఖ్యమైన కార్యాలని శ్రీ తుమ్మల చౌదరి విద్యార్థులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి జేశారు.

రాజగోపాలరావు ప్రసంగం

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ రాజగిడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ కార్మికులు, పారిశ్రామికులు, రైతులు, తదితర సామాన్య ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి, కోర్కెల సాధనకు ఏవిధంగానైతే సంఘాలుగా ఏర్పడి, ఆందోళనలు, ప్రదర్శనలు, ఉద్యమాలు నిర్వహిస్తున్నామో, అదే విధంగా నేటు వర్తకులు, దుకాణదారులు సంఘాలుగా ఏర్పడి ఆందోళన ఉద్యమాలు, ప్రదర్శనలు జరుపుతున్నారని వర్తక సంఘాలవంటివే ఇటువంటి చైతన్యాన్ని ప్రదర్శిస్తూ అంటే కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు పురించెంతో చైతన్యాన్ని ప్రదర్శించవలసిన వుందని చెప్పారు.

కిలో బియ్యం 61 పైసలకు అమ్మించాలని విజయవాడలో ఐక్యఉద్యమాన్ని నిర్వహించి, విజయాన్ని సాధించామని నిర్వజీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని, పై వర్గాలను కూడగట్టుకొనేందుకుగాను ప్రభుత్వం వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.

ప్రజలపై ప్రభుత్వం భారం మోపిన ప్రతిసారీ ప్రజలు ఐక్యంగా ప్రతిఘటిస్తే ఆ భారాన్ని తగ్గించుకొన వచ్చునని, ప్రజల కోసం పోరాడే అన్నిపార్టీలు కలిసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, ఎస్.ఎస్.పి. తదితర పార్టీలు ఐక్యంగా కలిసి పోరాడాలని కోరారు.

ఇటీవల పలు ప్రాంతాలలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు బంద్ ఉద్యమాలు నిర్వహించ బడ్డాయని, రోజు రోజుకు ధరలు పెరిగి పోతున్న కారణంగా, ప్రజలపై భారంపెరుగుతున్నదృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో కూడా బంద్ ఉద్యమాన్ని నిర్వహించాలని నిర్ణయించబడిందని స్పష్టం చేశారు. విజయవాడ పట్టణంలో ఈ బంద్ ఉద్యమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రతినిధులను విజ్ఞప్తి జేశారు.

ఈ బంద్ ఉద్యమాన్ని ప్రతిఘటించటానికి, విచ్ఛిన్నం చేయటానికి కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని, అందుచేత అందరూ కలిసికట్టుగా ఈ బంద్‌ను విజయవంతం చేయటానికి కలిసికృషి చేయాలని చెప్పారు.

ప్రజా సమస్యలపై ఐక్యంగా అందరూ పనిచేయాలని చెప్పారు.

నేడు దేశంలో అసాధారణమైన పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పుట్టిల్లయిన ఉత్తరప్రదేశ్‌లోనే కిట్టీ కాంగ్రెస్ అనే నినాదాన్ని యివ్వవలసిన అవసరం ఎంతో గలదని, ఇందుకు వామపక్షాలన్నీ కలిసి కృషిచేయాలని అన్నారు.

బంద్ ఉద్యమాన్ని విజయవంతం చేయటానికి అన్ని రంగాల్లోని ప్రజానీకాన్ని సమీకరించటానికి అందరూ కృషి చేయాలని శ్రీ రాజగోపాలరావు విజ్ఞప్తి చేశారు.

రామలింగయ్య ప్రసంగం

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య ప్రసంగిస్తూ, కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీలలో వచ్చిన చీలికలు ప్రభుత్వానికి అనుకూలించినవని, ఈ పార్టీలు తమ చీలికలను అవిగమించగలిగినట్లుగా పనిచేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టగలమని చెప్పారు.

నేడు రాజకీయాలు నిత్యజీవితంతో పెనవేసుకుపోయాయని అన్నారు. బంద్‌ను విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ దుష్ట విధానాలపై ప్రజలకుగల అసంతృప్తిని ముక్తకంఠంతో వ్యక్తపరచాలని అన్నారు.

ఇప్పుడున్న ఐక్యత బలపడాలని, దీనిని ఇంకా ముందుకు తీసుకు పోవాలని, నాయకులు వున్నా లేకపోయినా ప్రజలు ఉద్యమాలను ముందుకు తీసుకుపోతున్నారని చెప్పారు.

పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బంద్ కార్యక్రమాన్ని నిర్వహించే సందర్భంలో బంద్ ప్రాముఖ్యాన్ని గుర్తించాలని, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి పూనుకుంటే ఎటువంటి ఉద్యమాన్నయినా విజయవంతంగా నిర్వహించగలవనే విషయాన్ని ఇటీవల దేశంలో జరుగుతున్న ఉద్యమాలు రుజువు చేస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ దుష్ట విధానాలను, ప్రజావ్యతిరేక చర్యలను ఐక్యంగా ఎదుర్కొని ఓడించాలని చెప్పారు.

శ్రీ బూరాడ సీతారామయ్య ప్రసంగిస్తూ, కిలో బియ్యం 61 పైసలకు విక్రయించాలన్న డిమాండును సాధించటంలో మన ఉద్యమం ప్రారంభమయిందని, ఇక రెండవ ఘట్టం ప్రారంభం కాబోతున్నదని అన్నారు. ఎవరు కలిసివస్తారు, ఎవరు కలిసిరారు అని చూడకుండా ఈనెలాఖరులోనే బంద్ ఉద్యమాన్ని నిర్వహించాలని చెప్పారు. అన్ని ప్రజా సంఘాలతోను సంప్రదింపులు జరిపి బంద్‌ను విజయవంతంగా నిర్వహించాలని ప్రతినిధులను విజ్ఞప్తి జేశారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వలసాని వెంకట రత్నం మాట్లాడుతూ, బంద్ ఉద్యమం నిర్వహించటంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే వెనుక పడిందని దేశంలో జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే అన్నిరంగాలలోని ప్రజలు చైతన్యవంతులవుతున్నారన్న విషయం స్పష్టమవుతున్నదని అన్నారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాలు ఉధృతం అవుతున్నాయని చెప్పారు. ప్రజలకోసం పనిజేసే పార్టీలు చీలిపోవటం ప్రజలలో నిస్పృహ కలిగించినా, ఇప్పటికైనా మనం ఐక్య కార్యాచరణ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారాన్ని సాధించేందుకు కృషి చేయటానికి పూనుకోవటం బాలుడూడామని అన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఎస్. ఎస్ పి. ఇతర పార్టీలు ఐక్య వేదికమీదచేరి ఉద్యమాన్ని కలిసికట్టుగా ఇంకా ముందుకు తీసుకెళ్ళాలని చెప్పారు.

శ్రీయుతులు మాదెంపాటి భాస్కరరావు, జి. వి. కృష్ణ, కె. రాజేశ్వరరావు, టి. ఎస్. రామమూర్తి, చెన్నుతిరుమలరావు, ఏ. శాలయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు ముగింపుగా ప్రసంగిస్తూ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు సోవియట్ ఆర్థిక వేత్తల ఆగమనం

హైద్రాబాద్, విజయవాడలలో ఉభయదేశాల ఆర్థిక సహకారంపై జరిగే సదస్సులలో పాల్గొనే నిమిత్తం

విజయవాడ, అక్టోబరు 8

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘ ఆంధ్రప్రదేశ్‌శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు ఇలా ప్రకటిస్తున్నారు:

భారత సోవియట్ సాంస్కృతిక సంఘ జాతీయ సమితి ఆహ్వానంపై సోవియట్ ప్రముఖ ఆర్థిక వేత్తల ప్రతినిధివర్గం త్వరలో, భారత దేశంలో పర్యటించనున్నది. అక్టోబరు 27 వ తేదీన న్యూఢిల్లీ విచ్చేయనున్న యీ ప్రతినిధివర్గం రెండు వారాల పాటు భారతదేశంలో పర్యటిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్య నగరాలయిన హైద్రాబాద్, విజయవాడలను అక్టోబరు 28, 29 తేదీలలో యీ ప్రతినిధివర్గం పర్యటించనున్నది. ఈ సందర్భంలో విజయవాడ, హైదరాబాదులలో సదస్సులు ఏర్పాటౌతాయి.

సోవియట్ పంచవర్ష ప్రణాళిక, సోవియట్ యూనియన్‌లో యితరుల జరుగుచున్న ఆర్థిక సంస్కరణలపైన భారత సోవియట్ సాంస్కృతిక సహకారంపైన, వర్తమాన దేశాలకు సక్రమంగా ఆర్థిక సహాయాన్ని ముక్తకంఠంతో వ్యక్తపరచాలని అన్నారు.

ఇప్పుడున్న ఐక్యత బలపడాలని, దీనిని ఇంకా ముందుకు తీసుకు పోవాలని, నాయకులు వున్నా లేకపోయినా ప్రజలు ఉద్యమాలను ముందుకు తీసుకుపోతున్నారని చెప్పారు.

పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బంద్ కార్యక్రమాన్ని నిర్వహించే సందర్భంలో బంద్ ప్రాముఖ్యాన్ని గుర్తించాలని, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి పూనుకుంటే ఎటువంటి ఉద్యమాన్నయినా విజయవంతంగా నిర్వహించగలవనే విషయాన్ని ఇటీవల దేశంలో జరుగుతున్న ఉద్యమాలు రుజువు చేస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ దుష్ట విధానాలను, ప్రజావ్యతిరేక చర్యలను ఐక్యంగా ఎదుర్కొని ఓడించాలని చెప్పారు.

శ్రీ బూరాడ సీతారామయ్య ప్రసంగిస్తూ, కిలో బియ్యం 61 పైసలకు విక్రయించాలన్న డిమాండును సాధించటంతో మన ఉద్యమం ప్రారంభమయిందని, ఇక రెండవ ఘట్టం ప్రారంభం కాబోతున్నదని అన్నారు. ఎవరు కలిసివస్తారు, ఎవరు కలిసిరారు అని చూడకుండా ఈనెలాఖరులోనే బంద్ ఉద్యమాన్ని నిర్వహించాలని చెప్పారు. అన్ని ప్రజా సంఘాలతోను సంప్రదింపులు జరిపి బంద్‌ను విజయవంతంగా నిర్వహించాలని ప్రతినిధులను విజ్ఞప్తి జేశారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వలసాని వెంకట రత్నం మాట్లాడుతూ, బంద్ ఉద్యమం నిర్వహించటంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే వెనుక పడిందని దేశంలో జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే అన్నిరంగాలలోని ప్రజలు చైతన్యవంతులవుతున్నారన్న విషయం స్పష్టమవుతున్నదని అన్నారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాలు ఉధృతం అవుతున్నాయని చెప్పారు. ప్రజలకోసం పనిజేసే పార్టీలు చీలిపోవటం ప్రజలలో నిస్పృహ కలిగించినా, ఇప్పటికైనా మనం ఐక్య కార్యాచరణ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారాన్ని సాధించేందుకు కృషి చేయటానికి పూనుకోవటం బాలుడూడామని అన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఎస్. ఎస్ పి. ఇతర పార్టీలు ఐక్య వేదికమీదచేరి ఉద్యమాన్ని కలిసికట్టుగా ఇంకా ముందుకు తీసుకెళ్ళాలని చెప్పారు.

శ్రీయుతులు మాదెంపాటి భాస్కరరావు, జి. వి. కృష్ణ, కె. రాజేశ్వరరావు, టి. ఎస్. రామమూర్తి, చెన్నుతిరుమలరావు, ఏ. శాలయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు ముగింపుగా ప్రసంగిస్తూ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

జాతీయ పతాకం చింపినందుకు శిక్ష

నాగర్‌కోయిల్, అక్టోబరు 8

కన్యాకుమారిజిల్లా, మొండైకు కుటుంబుతూ దగ్గర ఆగస్టు 15 న కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ఎగరవేసిన జాతీయ పతాకాన్ని చించివేసినందుకు కుటుంబుడు ఆంథోనీ, లూయిస్‌లకు ఆరుమాసాల శిక్ష విధించారు.

కాంగ్రెస్ సిఫార్సు

(1 వ పేజీ తరువాయి)

నాంశాల విషయమై వారిచుట ఏకాభిప్రాయానికి రాలేక, సమస్యను మళ్ళీ కార్యవర్గం ముందుకు తేవడం సాధ్యమయ్యే విధిగా.

కార్యవర్గ తీర్మానంలో ఇలావుంది:

"భారత దేశంలో రాష్ట్రాల పునర్విభజనకు ప్రధాన ప్రాతిపదికను దృష్టిలో పెట్టుకొని మహారాష్ట్ర-మైసూరులకు, మైసూరు-కేరళలకు మధ్య వున్న సరిహద్దు వివాదాలను పరిష్కరించడం కోసం భారత ప్రభ

తంతితపాలా వాలీబాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు గెలుపు

హైద్రాబాద్, అక్టోబరు 8

అఖిలభారత తంతి తపాలా వాలీబాల్ పోటీలో ఆంధ్ర ప్రదేశ్ జట్టు వరుసగా రెండవ సంవత్సరం గెల్చాంచింది ఏకదమ్మున మధ్యప్రదేశ్ జట్టును 15-8తో ఓడించింది

ఆంధ్ర జట్టులో ఆటగాండ్రు జమిల్ అహమ్మద్, గులామ్ అహమ్మద్, హరి నారాయణరెడ్డి, రామమోహన్ జ్ఞానేశ్వర్, వెంకటరెడ్డి, ఆర్. ఎస్. మిస్త్రారావు (కోచ్)

మధ్యప్రదేశ్ ఆటగాండ్రు శ్రీజి.పి తివారీ, ఎ. ఎజిస్, జి ఎస్ ఎకేల్, కె బి అగర్వాల్, శ్రీ బి. ఎన్ జ్యాలిషి, శ్రీ జి. పి వార్డే,

మొయినుద్దీలా గోల్డుకప్ క్రికెట్

హైద్రాబాద్ అక్టోబరు 8

మూడురోజులపాటు జరిగే మొయినుద్దీలా గోల్డుకప్ క్రికెట్ పోటీలో ఇండియన్ స్పార్ట్స్ హైద్రాబాద్ బూస్ XI పై ఆటలో అయిదు వికెట్ల నష్టానికి 343 పరుగులు చేశారు.

రమేష్‌సిన్హా బేటింగ్ 120, దిల్జిత్‌సింగ్ 99, వెంకటరాఘవన్ 103.

కాకినాడ జగన్నాథపురంలో శ్రీ పల్లాటి సత్యలింగం నాయకర్ షష్టిపూర్తి వారి గృహంలో వైభవోపేతంగా జరిగింది.

ప్రెస్ వర్కు- నేర్పబడును

యువకులకు ఏని నేర్చుకొనుటకు మంచి అవకాశము ఇచ్చుచున్నాము. కంపోజింగ్ నేర్చుట: పనిని బట్టి వేతన నిర్ణయం — ప్రెస్ ఏనిలో అనుభవజ్ఞులకు ప్రత్యేకత యివ్వబడుతుంది. మీకు కావలసిన వివరములు: సర్వోదయ ప్రెస్ పటమట - విజయవాడ - 6 లో తెలుసుకొనవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్సుశాఖ

టి అండ్ ఎం డివిజను, విజయవాడ.2

అమ్మకం ప్రకటన

ఈ శాఖకు చెందిన దిగువ పేర్కొనబడిన యంత్రాలు మున్నగునాటిని, రాజమండ్రి పి. డబ్ల్యు డి. ఆర్. అండ్ బి. టి అండ్ ఎం. సబ్ డివిజను అసిస్టెంటు ఇంజనీరు 1966 అక్టోబరు 28 వ తేదీన ఉదయం 11 గంటలకు తమ కార్యాలయావరణలో బహిరంగ వేలంలో విక్రయిస్తారు.

వ్రతి వస్తువు వేలం, ప్రభుత్వ పాట మొత్తంతో ప్రారంభింపబడుతుంది. వేలంలో పాడదలచినవారు వేలంలో పాల్గొనడానికి పూర్వం ప్రభుత్వ పాట మొత్తంలో నార్లవ వంతు పైకాన్ని డిపాజిటు చేయాలి వేలంలో నెగ్గు పాటదార్లకు చెందిన డిపాజిటు మొత్తాలు వేలం ముగిసిన వెంటనే వారికి వాపసు చేయబడతాయి

యంత్రాలు మున్నగు వాటిని ఎవరైనా, ఆఫీసు పనిచేసేరోజులలో, ఉదయం 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల వరకు ఎప్పుడైనా పరిశీలించవచ్చు

వేలంలో నెగ్గిన పాటదారు మిగిలిన పాట సొమ్మును అమ్మకం ధృవపరచబడిన 30 రోజులలోగా చెల్లించవలె అమ్మకాన్ని ధృవ పరుచూ నెగ్గిన పాటదారునకు తెలియజేయ బడుతుంది.

ఎపి రణ్లు 'డి' కోడ్ ఎస్ ఎపెండిక్స్ ననుసరించి ఇతర అమ్మకం షరతులన్నింటినీ రాజమండ్రిలోని పి డబ్లు డి ఆర్. అండ్ బి. టి అండ్ ఎమ్ సబ్ డివిజను అసిస్టెంట్ ఇంజనీరు కార్యాలయంలో నోటీసు బోర్డుపై చదువుకోవచ్చు.

యంత్రాలు మున్నగువాటి వివరాలు	ప్రభుత్వ పాట
1. అట్లాస్ డీసెల్ ఎయిర్ కంప్రెసర్ నెం 50314 కంప్రెసర్ ఇంజన్‌తో సహా.	రు 8 000
2 లారీ ఎసిపి 1551 (1945 మోడల్) డిష్	2,000
3 అట్లాస్ డీసెల్ ఎయిర్ కంప్రెసర్ నెం 50315 కంప్రెసర్ ఇంజన్‌తో సహా	3,000
4 లారీలు, జీపులు మున్నగువాటికి సంబంధించిన ఎనిపిరాని, తొలగించిన భాగాలు, ముక్కలు ఇతర ఇనుప లురకలు - టన్నులు	120

[సం] ఎస్ ఎస్ శాస్త్రి,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్లు.డి, ఆర్. అండ్ బి టి అండ్ ఎం డివిజన్, విజయవాడ - 2

న్యాయస్థానంలో సుకర్నో వాజ్మూలం

సుబాంద్రియో కేసులో

జకార్తా, అక్టోబరు 8

ప్రభుత్వాన్ని కూలద్రోసేటందుకు కుట్ర పన్నినట్లు చేయబడిన ఆరోపణలపై డాక్టర్ సుబాంద్రియోను విచారిస్తున్న ఇండోనీషియా సైనికప్రభుత్వ ప్రత్యేక న్యాయస్థానం నేడు అధ్యక్షుడు సుకర్నో పంపిన వ్రాతపూర్వకమైన వాజ్మూలాన్ని యీరోజు నమోదు చేసుకొన్నది

విచలమైన అక్టోబరు తిరుగుబాటుకు ముందు ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలు ఉధృతమయిన పరిస్థితి గురించి సుబాంద్రియో తనతో యేమీ చర్చించి వుండలేదని సుకర్నో, న్యాయస్థానం అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చాడు

అయితే, తిరుగుబాటు సైనిక నాయకుల సమితి యేర్పాటుగురించి తాను, ఆ తదుపరి తంపివేయబడిన సర్వసైన్యాధిపతి అక్మల్ యానితో సంప్రదించినట్లు నిజమేనని సుకర్నో అంగీకరించాడు.

తిరుగుబాటు సమయంలో సుబాంద్రియో రాజధానిలో లేకుండా సుమాత్రా పర్యటనలో వుండటం ఎలా తటస్థించింది? అని కోర్టు సుకర్నోని మరో ప్రశ్న వేసింది.

అందుకాయన తానే సుబాంద్రియోను సుమాత్రా పర్యటనకు పంపినట్లు సమాధానమిచ్చాడు.

ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు బదిక్‌కు జైలులో గానీ, ఆగస్టులో గానీ స్వదేశానికి తిరిగి రమ్మని ఆదేశించారా అని కోర్టు అడిగిన మరో ప్రశ్నకు తనకు గుర్తున్నంతవరకు నూటో అనే మరో ప్రముఖకమ్యూనిస్టునాయకుణ్ణిమాత్రమే అలా ఆదేశించడం జరిగినట్లు సుకర్నో జవాబు యిచ్చారు. నూటో ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ ప్రముఖుల్లో ఒకడు అక్టోబరు తిరుగుబాటు అనంతరం అయనజాడ ఏమీ తెలియడంలేదు.

అంతకుముందు కోర్టుయెదుట యిచ్చిన తన వాజ్మూలంలో సుబాంద్రియో అధ్యక్షుని ఆదేశంమేరకు తానే బదిక్‌ను మాస్కో నుంచి తక్షణం తిరిగి రావలసిందిగా తంతి యిచ్చినట్లు చెప్పారు.

నిబంధనల ప్రకారం పనికి

రైల్వే స్టేషన్ మాష్టర్ల నిర్ణయం

అసోసియేషన్ నిర్ణయాల గురించి పార్లమెంటుసభ్యులకు శ్రీకుమారన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 9

డిశంబరు 1 నుండి నిబంధనల ప్రకారం పనిని ప్రారంభించవలసిందిగా అఖిలభారత రైల్వే స్టేషన్‌మాష్టర్ల, అసిస్టెంట్ స్టేషన్ మాష్టర్ల అసోసియేషన్ కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది.

పార్లమెంటు సభ్యుడు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ వి. కె. కుమారన్ స్టేషన్ మాష్టర్ల ఆరు కోర్కెల సాధనం కోసం ఈ నిర్ణయం జరిగిందని వత్రికల వారికి చెప్పాడు

1947 నుండి స్టేషన్ మాష్టర్లు తమ కోర్కెల సాధనకు శాంతియుతంగా అభ్యర్థన చేస్తున్నారని, ఇప్పుడీవిధంగా నిరసన తెలపటానికి అసోసియేషన్ నిశ్చయించిందని అన్నారు.

నిబంధనల ప్రకారం స్టేషన్‌మాష్టర్లు పని చేయడంవల్ల రైళ్ళ రాకపోకలు చాలా స్తంభించిపోతాయని ఆయన చెప్పారు.

అసోసియేషన్‌లో 31 వేలమంది స్టేషన్ మాష్టర్లు, అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లు సభ్యులుగా వున్నారు

'64 సంవత్సరం బోనస్ దీపావళి ముందుగా యివ్వాలి

అహ్మదాబాద్ మిల్లు కార్మికుల డిమాండ్

అహ్మదాబాద్, అక్టోబరు 7

అహ్మదాబాద్ మిల్లు కార్మికులకు 1964 సంవత్సరం బోనసు దీపావళికంటె ముందుగా యివ్వాలని మజూరుజాతీ మిల్లు పజ్దూర్ యూనియన్ సంయుక్త కాదూయ్‌ర్ సంగ్రామ్ సమితి నేడు డిమాండ్ చేసింది

రూపాయి విలువ తగ్గింపు దుష్ప్రభావం

(2 వ పేజీ తరువాయి)

కేటాయింపు పెరిగినది. ఈ ప్రకారము ప్రభుత్వ రంగములో రు 2410 కోట్లు ప్రైవేటు రంగములో రు 900 కోట్లు మొత్తము రు 3310 కోట్లు అయితే ఆహార ధాన్యాల ఉత్పత్తి రూపాయి విలువ తగ్గింపుకు ముందు ఎంతో, పెట్టుబడి పెరిగిన తర్వాత కూడా పుత్పత్తి పెరుగదు? కాని విత్తనానికి ఉత్పత్తిరేటు యింకా తగ్గుతుంది!!

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయరంగంలో పెట్టుబడులు - ఉత్పత్తి

కోట్ల రూపాయలలో

	రూపాయివిలువ తగ్గింపుకు పూర్వం పెట్టుబడి	రూపాయివిలువ తగ్గింపు తర్వాత పెట్టుబడి
ప్రభుత్వ రంగములో	2372	2410
ప్రైవేటు రంగములో	700	900
మొత్తము	3072	3310

	రూపాయివిలువ తగ్గింపుకు ముందు ఉత్పత్తి అంచనా	రూపాయివిలువ తగ్గింపు తర్వాత ఉత్పత్తి అంచనా
ఆహారధాన్యాలు	మిల్లియన్ టన్నులు 120	120
వత్తి	లక్షల బేళ్లు 85	86
వక్కెరకు (చెరకు)	లక్షల టన్నులు 135	135
నూనె విత్తులు	లక్షల టన్నులు 100	107
జనపనార	లక్షల బేళ్లు 80	90

పైపట్టికను చూచిన రూపాయి విలువ తగ్గింపువలన మన పెట్టుబడి 238 కోట్లు పెరిగిన ఉత్పత్తి అంచనాలు ఏమి పెరుగుదులేవు. ప్రధానంగా ఆహారధాన్యాల ఉత్పత్తిలో మార్పులేదు నూనె విత్తులు, జనపనార, వత్తిలో ఏదో కొద్ది పెరుగుదల చూపించారు.

నిజానికి ఈ ఉత్పత్తిని కూడా సాధించలేదు మూడవ ప్రణాళికలో ప్రభుత్వ రంగములో రు 1103 కోట్లు ఖర్చుపెట్టి వ్యవసాయోత్పత్తి రెండవ ప్రణాళికలో సాధించిన 3 9% కూడా సాధించలేక పోయారు. సంవత్సరమునకు ఉత్పత్తి పెరుగుదల 3.9% లోపునే వున్నది. నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వ రంగములో 2410 కోట్లు. మూడవ ప్రణాళికకంటే సుమారు రెండురెట్లు కాని మూడవ ప్రణాళిక నాటినుండి నేటివరకు ధరలు వివరీతంగా పెరిగిపోయాయి. దీనికి తోడు రూపాయి విలువ తగ్గింపబడినది అలాంటప్పుడు నాల్గవ ప్రణాళికలో రు 2410 కోట్లతో సంవ 1 కి 6 5% వంతున ఆహారధాన్యాల ఉత్పత్తి సాధించగలమని అంచనా వేయటం కేవలం దురాశతప్ప వాస్తవానికి సంబంధించిన విషయముకాదు. వ్యవసాయోత్పత్తులకు సంబంధించి మన మూడు ప్రణాళికల అనుభవముకూడ యిదే.

వ్యవసాయ ఉత్పత్తులు పెరగటానికి ముఖ్యకారణమైన నీటిపారుదల విషయము చూద్దాము.

రూపాయి విలువ తగ్గింపుకు పూర్వము రు 924 కోట్లు కేటాయించారు. రూపాయి విలువ తగ్గింపు తర్వాత రు 964 కోట్లు అయినది. కాని అదనంగా సాగులోకి తీసుకరావాలనుకున్న 90 లక్షల ఎకరాలో అంచనాలు అట్లాగే వున్నాయి. 40 కోట్లు కేటాయింపు పెరిగినా సాగులోకి తీసుకొచ్చే ఎకరాలు పెరగలేదు

మైనరు ఇరిగేషనుకు రూపాయి విలువ తగ్గింపుకు పూర్వం కేటాయించినది రు. 450 కోట్లు దీనితో 1 కోటి 70 లక్షలు అదనంగా సాగులోకి తేవాలని అంచనా. కాని రూపాయి విలువ తగ్గింపు తర్వాత కేటాయింపు రు. 520 కోట్లు అంటే రు. 70 కోట్లు అదనంగా కేటాయించినా సాగులోకి వస్తుందని అంచనా వేసినది, 1 కోటి 70 లక్షల ఎకరాలుమాత్రమే.

ఇరిగేషన్‌కు కేటాయింపు - అదనంగా సాగులోకి వచ్చు భూమి

కోట్ల లో

	రూపాయి విలువ తగ్గింపు పూర్వము	రూపాయి విలువ తగ్గింపు తర్వాత	పెరిగినది
మేజరు యిరిగేషన్	రు 924 కోట్లు	రు 964 కోట్లు	రు 40 కోట్లు
సాగులోకి వచ్చు భూమి	90 లక్షల ఎకరములు	90 లక్షలఎకరములు	సాగులోకివచ్చుభూమిలో పెరుగుదలలేదు
మైనరు యిరిగేషన్	రు 4 0 కోట్లు	రు 520 కోట్లు	రు 70 కోట్లు
సాగులోకి వచ్చు భూమి	1 కోటి 70 లక్షల ఎకరములు	1 కోటి 70 లక్షల ఎకరములు	సాగులోకివచ్చు భూమిలో పెరుదులేదు

మొత్తము ఇరిగేషన్ క్రింద కేటాయింపు రూపాయి విలువ తగ్గింపు తర్వాత రు. 110 కోట్లు పెరిగినది. కాని సాగుకువచ్చు ఎకరాల అంచనాలలో మార్పులేదు. యిదీ రూపాయి విలువ తగ్గింపు ఫలితము.

కాని నిజానికి నేటి పరిస్థితులో గత అనుభవాన్నిబట్టి మేజరు ఇరిగేషన్ క్రింద 90 లక్షల యకరాలు, మైనరు ఇరిగేషన్ క్రింద 1 కోటి 70 లక్షల యకరాలను సాగులోకి తీసుకరావటం సాధ్యంగాదు

మూడవ ప్రణాళికలో మేజరు ఇరిగేషన్ క్రింద రు. 437 కోట్లు ఖర్చుపెట్టి 55 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకరాగలరు.

కాని మూడవ ప్రణాళికలో విపరీతంగా ధరలు పెరగటం, రూపాయి విలువ తగ్గింపుకు జరిగిన తర్వాతకూడా యిప్పుడు మూడవ ప్రణాళికలో 964 కోట్ల రూపాయలతో మూడవ ప్రణాళిక పెట్టుబడికంటే నాల్గవ ప్రణాళికలో 1½ రెట్లు ఖర్చు పెట్టుబడితో 10 లక్షలఎకరాలు సాగులోకి అంటే సుమారు మూడవ ప్రణాళికకంటె రెండురెట్లు ఖర్చుతో భూమి సాగులోకి తీసుకురావాలని అంచనా వేయటములో అర్థమే లేదనేది వారిచ్చిన లెక్కలబట్టి స్పష్టంగా అర్థమవుతుంది అందువలన పెట్టుబడిపెంచినను ప్రణాళికచూచించిన మేరకు సాగులోకితెచ్చిన ఎంతో నష్టమేకాని ఆ మేరకుకూడ సాగులోకి తేలేకనేది స్పష్టమైనప్పుడు రూపాయి విలువ తగ్గింపువలన నష్టము ఎంతో బాగా అర్థమవుతుంది.

విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి విషయంలో ఈ తేడా యింకా కనపడుతుంది. రూపాయి విలువ తగ్గింపుకు ముందు రు 1878 కోట్లు కేటాయించితే రూపాయి విలువ తగ్గింపు తర్వాత రు 2080 కోట్లు కేటాయించారు. అంటే రు 202 కోట్లు పెరిగినది కాని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అంచనాలో తగ్గిపోయింది ఇన్‌స్టాలు కెపాసిటీ 21 మిల్లియన్ కిలోవాట్సునుండి 20 మిల్లియన్ కిలోవాట్సుకు తగ్గించబడినది

అదేవిధంగా విద్యుత్ ఉత్పాదకశక్తి PowerGenenationPotintial9400) మిల్లియన్ కిలోవాట్‌గంటలు (M KWH) నుండి 80000 కు తగ్గిపోయినది రూపాయి విలువ తగ్గింపువలన పెట్టుబడి ఒకవైపున పెంచినప్పటికి, ఉత్పత్తి అంచనాలో పడిపోయినది. రూపాయి విలువ తగ్గింపువల్ల కలిగే నష్టమేయిది! ఈ క్రింది పట్టికలో పెట్టుబడి, ఉత్పత్తి అంచనాలు పేర్కొని యిచ్చబడినాయి.

నాల్గవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తికోసము కేటాయింపులు

కోట్ల రూపాయలలో

	రూపాయి విలువ తగ్గింపుకు పూర్వము	రూపాయి విలువ తగ్గింపుకు తర్వాత
ప్రభుత్వ రంగంలో	1828	2030
ప్రైవేటు రంగములో	50	50
మొత్తము	1878	2080

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అంచనాలు

	రూపాయి విలువ తగ్గింపుకు ముందు	రూపాయి విలువ తగ్గింపు తర్వాత
ఇన్‌స్టాల్డు కెపాసిటీ	21 మిల్లియన్ కిలోవాట్సు	20 మిల్లియన్ కిలోవాట్సు
విద్యుదుత్పాదక శక్తి	84000 మిల్లియన్ కిలోవాట్ గంటలు	80000 మిల్లియన్ కిలోవాట్ గంటలు

రైల్వేలు నౌకా, రోడ్డురవాణా విషయములోకూడా యింతే ఈ సర్దుకింద రు 222 కోట్లు పెరిగినను ఉత్పత్తి నాధించు విషయములో అంచనాలు బాగా తగ్గించవలసి వచ్చినది. ఈ క్రింది ఎట్టికనుచూచిన అర్థమవుతుంది

రవాణా తంతి తపాలా సౌకర్యాలకోసం కేటాయింపు

కోట్ల రూ రూపాయలలో

	రూపాయి విలువ తగ్గింపుకు ముందు	రూపాయి విలువ తగ్గింపు తర్వాత
ప్రభుత్వ రంగం	2768	3010
ప్రైవేటు రంగము	650	630
మొత్తము	3418	3640

అభివృద్ధి సాధించుటకు అంచనాలు

రైల్వేల రవాణా	320 మిలియన్ టన్నులు	303 మిల్లియన్ టన్నులు
రోడ్డు	331 వేల కిలో మీటర్లు	334 వేల కిలోమీటర్లు
ఓడల రవాణా	30 లక్షల G R. T.	30 లక్షల G. R. T.
రోడ్డు వాహనములు	570 వేలు.	525 వేలు

పరిశ్రమల అభివృద్ధి కేటాయింపులలో కూడా రూపాయి విలువతగ్గింపు తర్వాత పెట్టుబడి కేటాయింపులు పెంచారు. రూపాయి విలువ తగ్గింపుకు ముందున్న రు 5266 కోట్లనుండి, రూపాయి విలువ తగ్గింపుతర్వాత రు. 6193 కోట్లకు పెంచారు. అంటే 927 కోట్లు పెరిగినది. కాని పరిశ్రమలలో వివిధ శాఖలలోను ఉత్పత్తి అంచనాలు పెరుగక పోగా తగ్గిపోయినది ముఖ్యమైన ఉక్కు పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి పరికరాలు, ఇతర యంత్ర పరికరాలు ఉత్పత్తి అంచనాలు తగ్గించుకోవలసి వచ్చినది.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఈ అంచనాలైనా ఎంతవరకు సాధించవలయునో చూడవలసిందే.

(సి. వి.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు కేటాయించిన పెట్టుబడి కోట్ల రూపాయలలో

	రూపాయి విలువ తగ్గింపుముందు	రూపాయి విలువ తగ్గించిన తర్వాత	పెరుగుదల
ప్రభుత్వ రంగములో	2866	3543	677
ప్రైవేటు రంగములో	2400	2650	250
మొత్తము	5266	6193	927

కొన్ని ముఖ్య పరిశ్రమలలో కేటాయింపులు రూపాయి విలువ తగ్గింపు తర్వాత పెరిగినను ఉత్పత్తి సాధనలో అంచనాలు ఎలా తగ్గించుకోవలసివచ్చినదో చూడండి మొత్తము ఎరిశ్రమ రంగములో వివరాలు ఇవ్వబడలేదు. కొన్నిముఖ్యమైనవిమాత్రమే ఇవ్వబడ్డాయి.

లోహ పరిశ్రమనే తీసుకుందాము మొదట దీనికి రు. 1433 కోట్లు కేటాయించారు. కాని రూపాయి విలువ తగ్గింపు తర్వాత అది రు. 2040 కోట్లకు పెరిగినది అంటే రు. 607 కోట్లు పెరిగినది. కాని యింత మొత్తము పెట్టుబడితో పెరిగినను రూపాయి విలువ తగ్గినందున ఉత్పత్తి అంచనాలు ఏదీ పోచూచు ఉక్కు ఇన్‌గాట్సు 130 లక్షల టన్నుల నుంచి 117 లక్షల టన్నులకు, తయారైన ఉక్కు 100 లక్షల టన్నులనుండి 88 లక్షలకు, పిగ్ ఐరన్ 32 లక్షల టన్నుల నుండి 30 లక్షల టన్నులకు ఉత్పత్తి అంచనాలు తగ్గించుకోవలసి వచ్చినది. అలాయిస్టీలు మాత్రము 4 లక్షల టన్నుల నుండి తగ్గింపలేదు అల్యూమినమ్ ఉత్పత్తిఅంచనాలో పెరుగుదల కొంత చూపించారు. క్రింది పట్టికలో చూడగలరు

లోహ పరిశ్రమలో పెట్టుబడి కేటాయింపు ఉత్పత్తి అంచనాలు

పెట్టుబడి	రూపాయి విలువ తగ్గింపుకు పూర్వము	రూపాయి విలువ తగ్గింపు తర్వాత
ప్రభుత్వ రంగములో	1057	1660
ప్రైవేటు రంగములో	376	380
మొత్తము	1433	2040
ఉత్పత్తి అంచనాలు		
ఇనుము ఉక్కు		
1. ఉక్కు ఇన్‌గాట్సు	టన్నులు 130 లక్షలు	టన్నులు 117 లక్షలు
2 తయారైన ఉక్కు	" 100 "	" 88 "
3 పిగ్ ఐరన్	" 32 "	" 30 "
అలాయిస్టీలు, స్టెయిన్ లేస్‌స్టీలు	" 4 "	" 4 "
అల్యూమినమ్	2 లక్షలు 60 వేలు	8 లక్షలు 80 వేలు

(సశేషం)

బెంగాల్ సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యమ విరమణ:

ప్రతిపక్ష పార్టీల నాయకుల హామీపై

కలకత్తా, అక్టోబరు 7

వేతనవేతనాల కోసం, గత నెల 7 వ తేదీన ప్రారంభమైన బెంగాల్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుల ఎని నిలుపుదల ఆందోళన నేటితో విరమింపబడింది.

రెండు రోజుల సుదీర్ఘ చర్చల అనంతరం ఉపాధ్యాయ సమితి యీ నిర్ణయం చేసింది. వామపక్ష పార్టీల ఐక్య సంఘటన, రాష్ట్ర సంగ్రామ సమితి, బెంగాల్ కాలేజీల విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల సంఘమూ తమ ఉద్యమ సందర్భంలో అరెస్టయిన వారందర్నీ ప్రభుత్వం విడుదలచేస్తుందని యిచ్చిన హామీపై తాము తమ ఆందోళనను విరమించుకున్నామని, సమితి ప్రతినిధి ఒకరు వత్రికావారికి చెప్పారు.

147 మంది మహిళలోసహా మొత్తం 2 200 మందికి పైగా వుపాధ్యాయులు యీ ఉద్యమంలో అరెస్టయినారు.

సుబ్రహ్మణ్యంకు నల్లజెండాలతో 'స్వాగతం'

కోయంబత్తూరు అక్టోబరు 8

సమీపంలోవున్న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యానికి కొంతమంది డి యమ్ కె కార్యకర్తలు నల్లజెండాలతో 'స్వాగత మిచ్చారు.

ఆహార సమస్యను పరిష్కరించటంలో సుబ్రహ్మణ్యం విఫలమయినందుకు నిరసనగా ఆయన తన నియోజకవర్గంలో జరిపే రెండురోజుల పర్యటన సందర్భంలో పీలంలో నల్ల ఎగ్జిబిషన్ నల్లజెండా ప్రదర్శన జరపాలని డి. యమ్ కె నిర్ణయించింది.

ఉద్యోగుల, కార్మికుల నిరసన ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

ఈరోజేగింపు బహిరంగసభ జరపాలని నిర్ణయించారు.

విజయవాడలో

విజయవాడ అక్టోబరు 7

విజయవాడలోని ప్రభుత్వోద్యోగసంఘాల వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన నేటి సాయంత్రం రైస్ మిల్లర్సు అసోసియేషన్ హాలులో శాసన మండలి సభ్యులు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

రాష్ట్ర సంయుక్త సమితి నిరసన వారం జరపాలని యిచ్చిన ఆదేశానుసారం ఈ సభ జరిగింది

ఈ సభలో తంతి తపాలా ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీ ఏ. రామమూర్తి ప్రసంగిస్తూ 1960లో జరిగిన కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె పోరాటాన్ని వివరిస్తూ, ప్రభుత్వం ప్రణాళికా విధానాలను పోషణీయం వైపుగాక పెట్టుబడిదారులు లాభపడేటట్లుగా అవలంబిస్తున్నదని చెప్పారు.

జీవితభీమా ఉద్యోగుల తరపున శ్రీ ఎస్ ఎస్. శాస్త్రి మాట్లాడుతూ. ఉద్యోగులకు నష్టం కలిగించే ఎలక్ట్రానిక్ కంప్యూటర్లను ప్రభుత్వం పెడుతున్నందున నిరసనను తెలిపారు.

జీతాల పెరుగుదలకు ధరలపెరుగుదలకు ఎక్కడా పొంతనలేదని బ్యాంకు ఉద్యోగుల తరపున శ్రీ యస్ వి. రావు ప్రసంగించారు.

రేడియోయూనియన్ నాయకులు శ్రీ పెల్లంకి సుబ్బారావు ప్రసంగిస్తూ వివిధ రాష్ట్రాలలో ఉద్యోగులు కార్మికులు సాగిస్తున్న ఆందోళన పోరాటాలను వివరించారు.

నాలవ తరగతి ప్రభుత్వోద్యోగులసంఘ అధ్యక్షులు శ్రీ ఏ. వీరాస్వామి ప్రసంగిస్తూ ధరల పెరుగుదలను అరికట్టలేని ప్రభుత్వాన్ని సవాలు చేశారు.

రేడియోయూనియన్ నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య ప్రభుత్వ వివాదాల దువ్వెనలను తెలిపారు.

ఉద్యోగుల, కార్మికుల ఉమ్మడి సమస్యలను పరిష్కరించుకొనడానికి ఐక్య పోరాటాన్ని చేబట్టాలని సభ తీర్మానించింది.

(సి. వి.

వియత్నాం సమస్య:

బ్రిటన్ పథకానికి సోవియట్ విముఖత

గ్రోమికోతో బ్రౌన్ సంప్రతింపుల వైఫల్యం

న్యూయార్క్, అక్టోబరు 9

వియత్నాం గురించి తమ దేశం చేసిన తాజా ప్రతిపాదనల గురించి బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జిబ్రౌన్ నిన్న సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోతో సుమారు గంటన్నరసేపు సంభాషించారు.

అయితే, సోవియట్ విదేశాంగ మంత్రి బ్రిటన్ ప్రతిపాదనలవల్ల యే మాత్రమూ సుముఖుడు చూపనట్లు తదుపరి వెల్లడైంది.

జెనీవా సభ సహాధ్యక్షులయిన తమ పురస్కరణలు, తమ ప్రభుత్వం చేసిన షట్ సూత్ర ప్రతిపాదనపై చర్చ జరిపేటందుకు తిరిగి జెనీవా సభను జరిపించేందుకు చొరవ తీసుకోవాలని బ్రౌన్, గ్రోమికోకు సవ్రశ్చెప్పి ప్రయత్నించారు.

ఈ సమావేశం చాలా సౌహార్ద పూరితమైన వాతావరణంలోనే జరిగింది. అయితే బ్రౌన్ ప్రతిపాదనలవల్ల, సోవియట్ ప్రభుత్వ వైఖరి ఆశాజనకంగా యే మాత్రమూ లేదు అని యీ సమావేశం అనంతరం బ్రిటిష్ విదేశాంగశాఖకు నన్నిహితులైనవారు వెల్లడిచేశారు.

ఉత్తర వియత్నాంపై దాడులు కొనసాగింపు

సైగాన్, అక్టోబరు 8

ఉత్తర వియత్నాంపై అమెరికా యుద్ధ విమానాలు గత 24 గంటల్లోనూ 90 సార్లు దాడులు జరిపాయి. ఒక విమానం కూలిపోయింది

ఇద్దరు పైలట్లుకూడా తెలియకుండాలేదని తెలుస్తోంది

దీనిబట్టీచూ ఉత్తర భాగంపైన హనోయ్ హైఫాంగ్‌పై విమానాలు తమ దాడులను కేంద్రీకరించాయి. కాబ్‌బావా - డాంగ్ హూయ్‌ల మధ్య రోడ్డు రైలు, నదీ మార్గాలపై దాడులు జరిపారు.

సింహళంలో ఆర్థిక సంక్షోభం

ఎగుమతి సరుకుల ధరల హెచ్చుతగ్గుల ఫలితం

కొలంబో, అక్టోబరు 8

సింహళం ప్రధానంగా ఎగుమతి చేసే, తేయాకు, రబ్బరు, కొబ్బరి మొదలైన వాటికి ప్రపంచ మార్కెట్‌లో ధరలు బాగా పడిపోయినవి ఇందువల్ల తమ దేశానికి తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదురవుతున్నది అని ప్రధాని శ్రీమతి సిరిమావో భండారునాయకె నిన్న యిక్కడ ఒక సభలో చెప్పారు.

అమెరికా, ఇండోనీషియా, మలేషియా మొదలైన దేశాల్లో తేయాకు ఎంత పెరిగిన దృష్ట్యా ప్రపంచ మార్కెట్‌లో తమ సరుకుకు తీవ్రమైన పోటీ ఏర్పడుతున్నది అని ప్రధాని చెప్పారు

BOOKS & PERIODICALS

"Revenue Test Part I & Criminal Judicial Test (Andhra Pradesh) Questions Answers for all Parts Available Apply: Account Test Institute, Madras - 8

డాక్టర్‌గా ఉండండి



పోస్టల్‌కోర్సుద్వారా ఇంటి వద్దనే కూర్చుని హోమియోపతిలో ఉన్నతమైన మూడు డిగ్రీలనుబొందండి. ప్రభుత్వం గుర్తించిన సంస్థనుంచి M D H M Sc (Homoeo) Gold Medalist డిగ్రీలను పొందిపడ్డును. పేరుప్రఖ్యాతలను పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE

P B 89 (V V) JULLUNDURCITY

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధకశాఖ - హైదరాబాద్

టెండర్ నోటీసు

ఈ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ వైద్యశాలలు మరియు పౌల్ట్రి ఫారములకు 1-11-66 నుండి 31-3-67 వరకు చేపల ఆహారము సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

చేపల ఆహారం

1. కావలసిన మొత్తం 43,000 kgs.
2 ఎస్టిమేటు మొత్తం రు. 86,000
3. కంట్రాక్టు కాలపరిమితి
4 టెండరు డాక్యుమెంటు ఖరీదు (తిరిగి ఇవ్వబడినది) రు.5-10 పై.
5.